# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 119 శుక్రవారం 23 జూన్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# ఫస్ట్ ఉమెన్ కు మోడీ బహుమతి

**న్యూయార్క్:**

ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఐక్యరాజ్యసమితి హెడ్‌క్వార్టర్స్‌లో అంతర్జాతీయ యోగ దినోత్సవంలో పాల్గొన్న ఆయన ఆ తరవాత ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్, ఆయన సతీమణి జిల్ బైడెన్‌ని కలిశారు. వారిద్దరూ మోదీని సాదరంగా స్వాగతించారు. ఆ సమయంలోనే బైడెన్ దంపతులు ప్రధాని మోదీకి పాత కెమెరాను గిఫ్ట్‌గా ఇచ్చారు. ఇటు ప్రధాని మోదీ మాత్రం జో బైడెన్ సతీమణి జిల్ బైడెన్‌కి గ్రీన్ డైమండ్ గిఫ్ట్‌గా ఇచ్చారు. మరి మోదీ ఆ వజ్రాన్ని ఎందుకు గిఫ్ట్‌గా ఇచ్చారు. అందులో అంత స్పెషల్ ఏముంది..? నార్మల్ డైమండ్స్‌కి దీనికి తేడాలేంటి..? ప్రధాని మోదీ జిల్ బైడెన్‌కి ఇచ్చిన ఆ ఆకుపచ్చ డైమండ్ బరువు 7.5 క్యారట్లు. అత్యాధునిక టెక్నాలజీతో ఈ స్పెషల్ డైమండ్‌ని తయారు చేశారు.



సాధారణంగా ఓ వజ్రాన్ని వెలికి తీసినప్పుడు అందులో ప్రతి క్యారట్‌కి కనీసం 125 పౌండ్ల కార్బన్ ఉంటుంది. కానీ మోదీ జిల్ బైడెన్‌కి ఇచ్చిన గ్రీన్ డైమండ్‌లో మాత్రం క్యారట్‌కి 0.028 గ్రాముల కార్బన్ మాత్రమే ఉంటుంది. మరో హైలైట్ ఏంటంటే...పర్యావరణానికి ఎలాంటి హాని చేయకుండా దీన్ని తయారు చేశారు. సోలార్, వైండ్ ఎనర్జీతో దీన్ని మన ఇండియాలోనే ఓ ల్యాబ్‌లో తీర్చి దిద్దారు. అంటే ఇది "మేడిన్ ఇండియా" డైమండ్. ఈ డైమండ్ "ది బెస్ట్" అని సర్టిఫికేట్ వచ్చేసిందన్నమాట. ఇక ఈ డైమండ్ పెట్టిన బాక్స్‌కి

02

# రాష్ట్రానికి మరో రూ.1425 కోట్ల పెట్టుబడులు

**అమరావతి**

ఒక కంపెనీని ప్రారంభించడంతో పాటు మరో మూడు కంపెనీల నిర్మాణ పనులకు సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి గురువారం తన కార్యాలయం నుంచి వర్చువల్గా శంకుస్థాపన చేసారు. క్రిబ్కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, విశ్వసముద్ర బయో ఎనర్జీ, సీసీఎల్ ఫుడ్ అండ్ బెవరేజెస్ పరిశ్రమలకు వర్చువల్గా శిలాఫలకం ఆవిష్కరించి, శంకుస్థాపన చేయడంతో పాటు గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సంస్థను అయన ప్రారంభించారు.సీఎం మాట్లాడుతూ ఈ రోజు వండర్పుల్ మూమెంట్. దాదాపుగా రూ. 1425 కోట్ల పెట్టుబడితో 3 జిల్లాల్లో మంచి కార్యక్రమం జరుగుతుంది. దీనివల్ల దాదాపుగా 2500 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ జిల్లాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. మూడు ప్లాంట్లకు శంకుస్థాపన చేయడంతో పాటు ఒక ప్లాంట్ను ప్రారంభిస్తున్నాను. శంకుస్థాపన చేసిన ప్లాంట్లన్నీ కూడా త్వరలో నిర్మాణం



అవుతున్నాయని అన్నారు. దాదాపుగా 2500 మందికి ఉద్యోగ అవకాశాలు, రూ.1425 కోట్ల పెట్టుబడితో ఈ యూనిట్ల ఏర్పాటు ద్వారా... గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్లో మనం చేసుకున్న ఎంఓయూలు కార్యరూపం దాల్చుతున్న మంచి ఘడియలు ఇవి. చాలా సంతోషకరమైన సందర్భమిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, పరిశ్రమలశాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, వ్యవసాయం, సహకార శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ పద్మావతి, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సీఈఓ ఎల్ శ్రీధర్ రెడ్డి, పలువురు పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.



# భారతీయులకు అమెరికా గుడ్‌న్యూస్

**న్యూఢిల్లీ:**

ప్రధాని నరేంద్రమోడీ మూడు రోజుల పర్యటనలో భాగంగా అమెరికాలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత్-అమెరికాల మధ్య బంధం మరింత బలపడనుంది. రక్షణ, సాంకేతిక విషయాల్లో ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరగనున్నాయి. ఇదిలా ఉంటే మోడీ పర్యటన వేళ.. అమెరికా భారతీయులకు శుభవార్త చెప్పబోతున్నట్లు తెలుస్తోంది. హెచ్-1బీ వీసాల విషయంలో అక్కడ పనిచేస్తు?న్న భారతీయ నిపుణులకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు బైడెన్ ప్రభుత్వం సిద్ధం అయిందని.. దీనిపై ప్రకటన వెలువడే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. హెచ్-1బీ వీసాల రెన్యూవల్ విధానాన్ని సరలీకరించేలా బైడెన్ యంత్రాంగం గురువారం నిర్ణయం తీసుకుంటుందని సమాచారం. ఇది అమలైతే ఎన్ఆర్ఐలు తమ వీసాలు రెన్యూవల్ చేసుకునేందుకు స్వదేశాలకు వెళ్లకుండా ఒక పైలట్ ప్రోగ్రామ్

02

# పటాన్‌చెరు వరకు మెట్రో విస్తరణ

**తొలి సమావేశంలోనే ఆమోదం**

**సీఎం కేసీఆర్ ప్రకటన**

**హైదరాబాద్:**

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్‌చెరులో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. కొల్లూరులో 128 ఎకరాల్లో నిర్మించిన 15,600 డబుల్‌బెడ్రూం ఇళ్లను ప్రారంభించిన ముఖ్యమంత్రి అనంతరం పటాన్?చెరు పట్టణంలో సుమారు రూ.184 కోట్లతో 200 బెడ్‌ల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్



మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం పటాన్‌చెరు వాసులకు శుభవార్త తెలిపారు. భవిష్యత్తులో పటాన్‌చెరు

02

# భారత్-అమెరికా మధ్య బంధం చాలా గొప్పది

**అమెరికా అధ్యక్షుడు బైడెన్**

**వాషింగ్టన్:**

తనకు దక్కిన గౌరవం 140 కోట్ల మంది భారతీయులకు, 4 మిలియన్ల భారతీయ అమెరికన్లకు లభించిన గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ వివిధ రాష్ట్రాల్లో పర్యటించి తిరిగి వైట్‌హౌస్‌కు చేరుకున్నారు. ఆయనకు అమెరికా అధ్యక్షుడు బైడెన్ దంపతులు ఘనస్వాగతం పలికారు. ఆయనకు గౌరవ

02



# రెండు నెలల్లోనే రూ.25వేల కోట్లు పన్నులు


**ఆశాజనకంగా కొత్త ప్రభుత్వానికి పన్నుల వసూళ్లు**

**ఐదు గ్యారెంటీలతో పెనుభారం మోసే పరిస్థితి**

**జూలై 7న కొత్త బడ్జెట్**

**బెంగళూరు :**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఐదు గ్యారెంటీలతో పెనుభారం మోసే



పరిస్థితి ఏర్పడింది. ఎలా నిధులు సమకూర్చుకోవాలో అనే ఆలోచనలో పడిన కొత్త ప్రభుత్వానికి పన్నుల

02

# అస్సాం రాష్ట్రాన్ని ముంచెత్తుతున్న వరదలు

**వరదలలో చిక్కుకున్న 1.20 లక్షల మంది ప్రజలు**

**అస్సాం :**

అస్సాం రాష్ట్రాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. భారీ వర్షాలకు పోటెత్తిన వరద కారణంగా రాష్ట్రం అతలాకుతలమవుతోంది. సుమారు 20 జిల్లాల్లో పరిస్థితి దయనీయంగా మారింది. ఎక్కడికక్కడ రోడ్లు దెబ్బతిన్నాయి. ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కుంభవృష్టిగా



02

# ఫస్ట్ ఉమెన్ కు మోడీ బహుమతి

(మొదటిపేజీ తరువాయి)

కూడా ఓ ప్రత్యేకత ఉంది. కశ్మీర్‌లోని కళాకారులు దీన్ని తయారు చేశారు. దీన్ని ఖజీజూతివతీ వ్డఇష్త్ను బాక్స్‌గా పిలుస్తారు. పేపర్‌ని, ఓ రకమైన పేస్ట్‌ని కలిపి ఈ బాక్సులు తయారు చేస్తారు. కశ్మీర్‌కి మాత్రమే సొంతమైన కళ ఇది. ఇందులో చాలా డిజైన్స్ కూడా తయారు చేస్తారు కళాకారులు. ఎన్నో ఏళ్ల పాటు చెక్కు చెదరకుండా ఉంటాయివి. దీన్ని ఎజీతీ-వ-ఎజీశ్రీజీఎటజీనితిగా పిలుస్తారు. ఓ రకంగా మన దేశ సంస్కృతిని ప్రతిబింబించే బాక్స్ ఇది. సాధారణ వజ్రంతో పోల్చి చూస్తే గ్రీన్ డైమండ్ చాలా స్పెషల్. అటామిక్ రేడియేషన్‌లో చాలా ఏళ్ల పాటు ఉంచితే కానీ ఈ డైమండ్ ఇంత అందంగా తయారవదు. అంతే కాదు. ఇది చాలా ఏళ్ల పాటు చెక్కు చెదరకుండా ఉంటుంది. ఈ గ్రీన్ డైమండ్‌లో చాలా రకాలుంటాయి. లైట్ గ్రీన్, ఫ్యాన్సీ గ్రీన్, ఫ్యాన్సీ డీప్...ఈ మోడల్స్‌లో ఇది అందుబాటులో ఉంటుంది. కలర్డ్ డైమండ్స్ కన్నా వీటి విలువ ఎక్కువ. గ్రీన్ డైమండ్‌తో పాటు పింక్ డైమండ్స్‌కీ మార్కెట్‌లో విలువ ఎక్కువగా ఉంటుంది.

# భారతీయులకు అమెరికా గుడ్‌న్యూస్

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు దీని కింద కొంత మంది విదేశీయులకు మాత్రమే అవకాశం ఉండేది. అయితే ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని విస్తరించనున్నట్లు సమాచారం.విదేశీ నిపుణులకు అమెరికా హెచ్-1బీ వీసాలను ఇస్తోంది. ఏటా ఈ రకమైన వీసాలను భారతీయులే అధికంగా ఉపయోగించుకుంటున్నారు. 2022 ఆర్థిక సంవత్సరంలో 4,42,000 మంది హెచ్-1బీ వీసా వినియోగదారుల్లో 73 శాతం మంది భారతీయులే ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. కాగా ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం.. వీసా స్టాంపింగ్ కోసం ఆయా దేశాల్లోని అమెరికన్ కాన్సులేట్/ఎంబీసీల్లో దరఖాస్తు చేసుకోవాలి. హెచ్-1బీ వీసాల రెన్యూవల్, కొత్తగా పొందడానికి ఇంటర్వ్యూ కోసం ప్రస్తుతం ఎక్కువ రోజుల వెయిటింగ్ పిరయడ్ ఉంటోంది. అత్యవసర సమయాల్లో స్వదేశానికి వెళ్లాంటేనే భయపడే పరిస్థితి ఉంది. వీసా అపాయింట్మెంట్లో జాప్యంపై ఎన్ఆర్ఐలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సమయంలో అమెరికా ప్రభుత్వం శుభవార్త చెప్పేందుకు సిద్ధం అవుతోందని సమాచారం.

# భారత్-అమెరికా మధ్య బంధం చాలా గొప్పది

(మొదటిపేజీ తరువాయి)

సూచకంగా 19 రౌండ్‌లు గాల్లోకి కాల్పులు జరిపారు. అమెరికా గీతాలాపనలో మోదీ,బైడెన్ పాల్గొన్నారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. భారత్, అమెరికా మధ్య బంధం చాలా గొప్పదని అమెరికా అధ్యక్షుడు బైడెన్ తెలిపారు.ఇరుదేశాల మధ్య ఒకే సారూప్య విలువలు ఉన్నట్లు చెప్పారు. ఇరుదేశాల ప్రజల మధ్య ప్రత్యేక బంధం ఏర్పడిందన్నారు.

# రెండు నెలల్లోనే రూ.25వేల కోట్లు పన్నులు

(మొదటిపేజీ తరువాయి)

వసూళ్లు కొంత ఆశాజనకంగా కనిపిస్తున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన రెండు నెలల్లోనే రూ.25వేల కోట్లు పన్నుల రూపంలో రావడం ప్రభుత్వానికి ఊరటనిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వానికి సొంత పన్నుల మూలమైన వాణిజ్య, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, వాహనాల పన్నుల ద్వారా ఉత్తమంగా ఆదాయం సమకూరుతోంది. జూలై 7న కొత్త బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. కొత్తగా పన్నులకు లక్ష్యం పెట్టుకోనున్నారు. కొత్త యాక్షన్‌ప్లాన్ అప్పటి నుంచి అమలులోకి రానుంది. కొవిడ్ తర్వాత రాష్ట్రంలో క్రమేపీ ఆర్థిక వ్యవహారాలు మెరుగవుతున్నాయి. అందుకు తగినట్టుగానే పన్నుల వసూళ్ల లక్ష్యం పూర్తి చేసేందుకు ఆర్థికశాఖ క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తోంది. శాసనసభ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడే 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైంది. వాణిజ్య పన్నుల ద్వారా రూ.9,311 కోట్లు వసూలయింది. 2022-23 ఆర్థిక సంవత్సరం చివరి భాగం మార్చిలో సరుకు, సేవా వ్యవహారాలు మెరుగయ్యాయి. దీనికితోడు వ్యాపార వ్యవహారాలు, పారిశ్రామికవేత్తలతోపాటు ఉత్తమ లావాదేవీలు కొనసాగిన మేరకు పన్నుల చెల్లింపుల ద్వారా ఆదాయం గణనీయంగా పెరిగింది. అబ్కారీ శాఖ ద్వారా రెండు నెలల్లో రూ.4,484 కోట్లు ఆదాయం సమకూరింది. మే నెలలో రూ.2,526 కోట్లు వసూలైంది. గత సంవత్సరంతో పోలిస్తే రూ.187 కోట్లు అధికంగా వసూలైంది. శాసనసభ ఎన్నికలు, ఫలితాలు ప్రకటించిన వ్యవధిలోనే ఆదాయం పెరగడం విశేషం. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ద్వారా రూ.2,624 కోట్లు సాధ్యమైంది. ఆస్తుల రిజిస్ట్రేషన్, డాక్యుమెంట్లు సరళీకృతం చేసేందుకు కావేరి 2.0 టెక్నాలజీని ఏప్రిల్ 1నుంచి ప్రవేశపెట్టారు. కొత్త సాంకేతికత ద్వారా ఆస్తుల రిజిస్ట్రేషన్ మరింత సులభతరమైంది. మోటారు వాహనాల పన్నుల ద్వారా ఏప్రిల్, మే నెలల్లో రూ.1,562 కోట్లు సాధ్యమైంది. ఏడాది టార్గెట్‌లో ఆశాజనకంగా పన్నుల వసూలైనట్టయింది.

# గృహలక్ష్మి'కి లైన్ క్లియర్

**హైదరాబాద్ :**

పేదల గృహ నిర్మాణ పథకం 'గృహలక్ష్మి'కి లైన్ క్లియరైంది. పథకం అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో ఇక దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానున్నది. సొంత జాగా ఉన్న పేదలకు మూడు దశల్లో రూ.3 లక్షలు (పూర్తి సబ్సిడీ) మంజూరు చేస్తారు. గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.12,000 కోట్లు కేటాయించింది. సొంత జాగా ఉండి ఇల్లు నిర్మించుకోలేని వారికోసం ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఒక్కో నియోజకవర్గంలో కనీసం 3,000 ఇండ్ల చొప్పున ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 4 లక్షల ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకొన్నది. మార్గదర్శకాల ప్రకారం.. ఇంటిని లబ్ధిదారు ఇష్టమొచ్చిన డిజైన్‌లో నిర్మించుకోవచ్చు. అయితే, కనీసం 2 గదులు, ఒక టాయ్‌లెట్ కచ్చితంగా ఉండాలి. జిల్లా స్థాయిలో కలెక్టర్, జీహెచ్ఎంసీ పరిధిలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఈ పథకాన్ని అమలుచేస్తారు. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హతలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్ అర్హుల జాబితాను సిద్ధం చేస్తారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం దశలవారీగా ఇండ్లను మంజూరు చేస్తుంది. మంజూరైన ఇండ్ల కన్నా ఎక్కువమంది దరఖాస్తుదారులు ఉంటే వెయిటింగ్ లిస్ట్‌ను రూపొందించి అనంతరం మంజూరైన ఇండ్లలో ప్రాధాన్యం కల్పిస్తారు. నిర్మాణ పురోగతిని మండల, సర్కిల్ కార్యాలయం క్షేత్రస్థాయిలో పరిశీలించి బిల్లులను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తుంది. ఆమోదం తర్వాత రాష్ట్ర నోడల్ అకౌంట్ నుంచి లబ్ధిదారు బ్యాంక్ ఖాతాకు నేరుగా నిధులు బదిలీ అవుతాయి. నిర్మాణ పురోగతి, అయిన వ్యయం ఆధారంగా దశలవారీగా నిధులు మంజూరు అవుతాయి.గృహలక్ష్మి పథకం అమలుకోసం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ (టీఎస్‌హెచ్‌సీఎల్) ఆధ్వర్యంలో, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహకారంతో ప్రత్యేకంగా పోర్టల్‌తోపాటు మొబైల్ అప్లికేషన్‌ను అభివృద్ధి చేస్తారు. ఇండ్ల మంజూరు, బిల్లులకు సంబంధించిన ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లోనే సాగుతుంది. ఇంటి నిర్మాణానికి సంబంధించి బేస్‌మెంట్, రూఫ్ లెవల్, అనంతరం పూర్తయ్యాక మొత్తం మూడు దశల్లో ఫొటోలు తీసుకొని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు.

# పటాన్‌చెరు వరకు మెట్రో విస్తరణ

(మొదటిపేజీ తరువాయి)

వరకు విస్తరిస్తామని హామీ ఇచ్చారు.ఈ విషయమై కేసీఆర్ మాట్లాడుతూ.. 'పటాన్‌చెరు వరకు మెట్రో కావాలని అడుగుతున్నారు. తప్పకుండా మెట్రో పటాన్ చెరు వరకు రావాలి. హైదరాబాద్ సిటీలో ఎక్కువగా ట్రాఫిక్ ఉండే కారిడార్ పటాన్‌చెరు నుంచి హయత్ నగర్ వరకు. కాబట్టి పటాన్‌చెరు నుండచి హయత్ నగర్ వరకు కచ్చితంగా మెట్రో వచ్చి తీరుతుంది. అయితే మీరు మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే వచ్చి తీరుతుంది. మళ్లీ ప్రభుత్వం ఏర్పడగానే మొట్ట మొదటి క్యాబినేట్ మీటింగ్‌లో పటాన్ చెరు నుంచి హయత్ మెట్రో రైలుకు ఆమోదముద్ర వేస్తామని మాటిస్తున్నాను. అందులో ఏమాత్రం సందేహం లేదు.రాష్ట్రం ఏర్పడే క్రమంలో అనేకమైనటువంటి అపవాదులు, అనేకమైన అపోహలు, అనుమానాలు కలిగించారు. తెలంగాణ చిమ్మని చీకటవుతుంది.. కరెంటు రానే రాదన్నారు. పటాన్‌చెరులో అప్పుడు పరిశ్రమల వారు కరెంటు కావాలని సమ్మెలు చేసేవారు. ఇవాళ మూడుషిఫ్టుల్లో పరిశ్రమలు నడుస్తున్నయ్. భారతదేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో పరిశ్రమలకు 24గంటల కరెంటు ఇస్తున్నాం. ఎన్ని కష్టాలు, నష్టాలకోర్చి పరిశ్రమలు, డొమెస్టిక్, గృహాలకు, కమర్షియల్, వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇచ్చే రాష్ట్రం తెలంగాణ. ఇంటింటికీ నల్లాపెట్టి నీళ్లిచ్చే రాష్ట్రం తెలంగాణ. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ నెంబర్ వన్ తెలంగాణ. ఎందుకు కొరగాకుండాపోతారని ఎవరైతే శాపాలు పెట్టారో వారిని మించిపో.. 3.17లక్షలతో పర్‌క్యాపిటా ఇన్‌కంలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ స్థాయికి చేరుకున్నాం' అన్నారు.

'ఈ ప్రగతి అంతా మీ అందరి ప్రేమ, మద్దతు, కార్మికుల కృషి, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధుల కృషితో ఇదంతా సాధించాం. మెట్రోరైల్ సంగారెడ్డికి రావాలంటున్నారు. తప్పనిసరిగా రావాలి. ఇటీవల విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గానికి వెళితే.. మహేశ్వరానికి మెట్రో రావాలని కోరారు. అక్కడే ఆ సభలోనే నేను చెప్పాను. హైదరాబాద్ సిటీలో అత్యధికంగా ట్రాఫిక్ ఉండే కారిడర్ పటాన్‌చెరు నుంచి దిల్‌సుఖ్‌నగర్. పటాన్‌చెరువు నుంచి హయత్‌నగర్ వరకు మెట్రోరావాల్సి ఉంది. మళ్లీ ఎన్నికల్లో గెలిస్తే మెట్రో తప్పకుండా వస్తుంది. మళ్లీ వచ్చే ప్రభుత్వం తొలి కేబినెట్ సమావేశంలో పటాన్‌చెరు నుంచి హయత్‌నగర్ మెట్రోరైలుకు మంజూరు ఇప్పిస్తానని వ్యక్తిగతంగా వాగ్ధానం చేస్తున్నాను. మహిపాల్‌రెడ్డి పారిశ్రామిక ప్రాంతానికి ప్రత్యేకంగా పాలిటెక్నిక్ కావాలని అడిగారు. ఇవాళనే మంజూరు చేస్తూ జీవో జారీ చేస్తాం. ఈ ప్రాంతంలో విపరీతమైనటువంటి కాలనీలు వస్తున్నయ్. ఇప్పుడే కొల్లూరులో 17వేలపైచీలుకు డబుల్ రూం ఇండ్లకు ప్రారంభోత్సవం చేశాం. పటాన్‌చెరువుకు 2వేల ఇండ్లు కేటాయిస్తున్నాం' అన్నారు.'పటాన్‌చెరువులు పరిశ్రమలు బాగా నడుస్తున్నయ్. ఒక కండ్ల అద్దాలు తయారు చేసే.. మెడికల్ డివైజెస్ పార్క్ వస్తే.. ఆ ఒక్క పార్కులో 15వేల మంది పని చేస్తున్నారని చెప్పడం సంతోషమనిపిస్తుంది. పటాన్‌చెరు ఇంకా అభివృద్ధి చెప్పాలి. ఇక్కడ ఐటీ ఇండస్ట్రీని మంత్రి కేటీఆర్‌ను పంపిస్తాను. త్వరలో ఐటీ కంపెనీలు వచ్చేలా ఏర్పాట్లు చేస్తాం. భూపాల్‌రెడ్డి పదేపదే కోరుతున్నారు. రామసముద్రం చెరువు సుందరీకరించి గొప్పగా చేయాలని కోరుతున్నారు. ఇరిగేషన్ శాఖ నుంచి నిధులు మంజూరు చేయాలని హరీశ్‌రావుకు సూచిస్తున్నా. సిద్దిపేట కోమటిచెరువు తరహాలో అభివృద్ధి చేస్తాం. కాలనీలు వచ్చిన వెంటనే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రాదు. అదనంగా సహాయం కావాలని ఎమ్మెల్యే కోరుతున్నారు.

మూడు మున్సిపాలిటీలకు రూ.30కోట్ల నిధులు, మూడు డివిజన్లకు రూ.30కోట్లు కేటాయిస్తున్నాం.55 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకంగా అభివృద్ధి కోసం సీఎం ఫండ్ నుంచి రూ.15లక్షలు మంజూరు చేస్తున్నాం. ఎప్పటి నుంచే ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి రెవెన్యూ డివిజన్ కావాలని కోరుతున్నారు. త్వరలోనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తాం. మాజీ సీఎస్ రాజీవ్‌శర్మకు నేను ధన్యవాదాలు చెప్పాలి. పదవీ విరమణ చేశాక నా కోరిక మేరకు పొల్యూషన్ బోర్డ్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఈ ప్రాంతంలో పొల్యూషన్ రాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఇక్కడ సూపర్ స్పెషల్ హాస్పిటల్ వచ్చేలా రాజీవ్ శర్మ చొరవ చూపారు. మనం కడుతున్న డబుల్ బెడ్రూం ఇండ్లు భారత్‌లో ఎక్కడా ఉండవ్. మంచినీళ్ల సరఫరా ఎక్కడా కనిపించదు. అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టు తీసుకొని రాష్ట్రంలో నీళ్ల కరువు లేకుండా మటుమాయం చేసుకున్నాం. ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేసుకోవాల్సి ఉంది' అని కేసీఆర్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అడిగిన మేరకు పాలిటెక్నిక్ కళాశాలకు ఈరోజు జీవో జారీ చేస్తాము' అని చెప్పుకొచ్చారు.కేసీఆర్ ఇంకా మాట్లాడుతూ.. పటాన్ చెరులో ఐటీ పరిశ్రమలు తీసుకొస్తాం. ఈ విషయమై కేటీఆర్‌తో మాట్లాడుతాను. పటాన్‌చెరు ఇంకా అభివృద్ధి చెందాలి. రామసముద్రం చెరువు సుందరీకరణ పనులు చేపట్టాలని అధికారులు సూచించారు.ఇక్కడ ఎకరం అమ్మి...అక్కడ 50 ఎకరాలుతెలంగాణలో ఎకరం భూమి అమ్మి ఏపీలో 50 నుంచి 100 ఎకరాలు భూమి కొంటున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఇటీవల చంద్రబాబు నాయుడు అన్న ఆ మాటలను ఇప్పుడు కేసీఆర్ ఉటంకించారు. ఏపీలో సీఎం జగన్ వల్ల సంపద నాశనం అయిపోయిందని, భూముల రేట్లు పడిపోయాయని ఇటీవల చంద్రబాబు ఓ రోడ్ షోలో అన్నారు. గతంలో ఏపీలో ఎకరం అమ్మితే తెలంగాణలో పదుల సంఖ్యలో ఎకరాలు కొనేవాళ్లని, జగన్ వచ్చాక పరిస్థితి తారుమారైందని విమర్శించారు. తాజాగా చంద్రబాబు మాటలను పటాన్ చెరు పర్యటనలో భాగంగా కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ బంగారు తెలంగాణ అవుతుందనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. పటిష్ఠ నాయకుడు, నాయకత్వం ఉంటే అన్నీ సాధ్యమవుతాయని కేసీఆర్ అన్నారు.సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో ఓ ఆస్పత్రి నిర్మాణానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. రూ.183కోట్లతో నిర్మించనున్న 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇక్కడ కట్టనున్నారు. భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని ఆసుపత్రి నిర్మాణానికి పునాదిరాయి వేశారు.

# అస్సాం రాష్ట్రాన్ని ముంచెత్తుతున్న వరదలు

(మొదటిపేజీ తరువాయి)

కురుస్తున్న వర్షానికి నదులు పొంగి పొర్లుతున్నాయి. పలు నదులు ఉగ్రరూపం దాల్చి ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. 20 జిల్లాల్లో దాదాపు 1.20 లక్షల మంది వరదల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది.అస్సాం స్టేట్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ ప్రకారం.. అస్సాం సహా పొరుగు దేశమైన భూటాన్ లో కుండపోత వర్షం కురుస్తోంది. దీంతో అనేక నదులు పొంగి ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. దీంతో బజలి, బక్సా, బార్పేట, బిశ్వనాథ్, చిరాంగ్, దర్రాంగ్, ధేమాజీ, ధుబ్రి, దిబ్రూఘర్, గోలాఘాట్, హోజాయ్, కమ్రూప్, కోక్రార్ఝర్, లఖింపూర్, నాగావ్, నల్బరి, సోనిత్ పూర్, తముల్ పూర్, ఉడల్ గురి జిల్లాల్లోని




45 రెవెన్యూ గ్రామాల పరిధి గల 780 గ్రామాలు ముంపునకు గురయ్యాయి.నల్బరీ జిల్లాలో 44,707 మంది, బక్సాలో 26,571 మంది, లఖింపూర్ లో 25,096 మంది, తముల్ పూర్ లో 15,610 మంది, బార్ పేట జిల్లాలో 3,840 మంది ప్రజలు ప్రభావితులయ్యారు. మరోవైపు వరదల కారణంగా ప్రభావిత ప్రాంతాల్లో సుమారు 1.07 లక్షల పెంపుడు జంతువులు, కోళ్లు కూడా దెబ్బతిన్నాయి. వరద కారణంగా రాష్ట్రంలో బుధవారం నాలుగు కట్టలు, 72 రోడ్లు, 7 వంతెనలు దెబ్బతిన్నాయి.మరోవైపు ఎన్డీఆర్ఎఫ్ (ఔఆఖీఈ), ఎస్డీఆర్ఎఫ్ (ూఆఖీఈ), ఫైర్, ఎమర్జెన్సీ సర్వీసెస్ వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతున్నారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వరద ప్రభావిత జిల్లాల్లో 14 సహాయక శిబిరాలు, 17 సహాయ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. బక్సా, ధుబ్రి, కోక్రార్ఝర్, నల్బారి, తముల్బార్ జిల్లాల్లోని సహాయ శిబిరాల్లో సుమారు 2,091 మంది ప్రజలు తలదాచుకుంటున్నారు.

# జూలై 5 విచారణకు రావాలి

**హైదరాబాద్:**

మార్గదర్శి చిట్ ఫండ్స్ కేసులో నిందితులుగా ఉన్న రామోజీ రావు, శైలజా కిరణ్ లకు ఏపీ సీఐడీ నోటీసులు జారీ చేసింది. 41ఏ కింద నోటీసులు ఇచ్చి, జులై 5న గుంటూరులోని సీఐడీ రీజినల్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని పేర్కొంది. ఈ కేసులో రామోజీ రావు ఏ1గా, శైలజా కిరణ్ ఏ2గా ఉన్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లోని రామోజీరావు నివాసంలో రెండు విడతలుగా రామోజీరావు, శైలజా కిరణ్‌లను సీఐడీ అధికారులు ప్రశ్నించారు. మొత్తం మూడు చట్టాల కింద కేసులు నమోదు చేసింది సీఐడీ. ఐపీసీ సెక్షన్ 120(ః), 409, 420, 477(ం) , రెడ్ విత్ 34 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు అధికారులు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఇన్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1999 సెక్షన్ 5 ప్రకారం, అలాగే చిట్ ఫండ్ యాక్ట్ 1982 లోని సెక్షన్ 76,79 ప్రకారం ఈ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లుగా సీఐడీ తెలిపింది. నమోదైన ఎఫ్ఐఆర్‌లలో ఈనాడు సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు, మార్గదర్శి చిట్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్, అలాగే ఆ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ శైలజా కిరణ్, అలాగే ఆయా బ్రాంచీల మేనేజర్ల పేర్లను చేర్చారుమార్గదర్శి చిట్ ఫండ్స్ సంస్థకు చెందిన





ఆస్తులను సీఐడీ ద్వారా అటాచ్ చేశారు. మార్గదర్శికి సంబంధించిన రూ. వెయ్యికోట్ల ఆస్తులను రెండు విడతలుగా అటాచ్ చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అటాచ్ చేసిన ఆస్తులను ఈ కేసు తేలేవరకూ ఎటువంటి క్రయవిక్రయాలు జరిపేందుకు అవకాశం లేదని సీఐ? అదికారులు చెబుతున్నారు. చిట్స్‌ద్వారా మార్గదర్శి సేకరించిన సొమ్మును హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆఫీస్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టినట్లు వివరించింది. సోదాల సమయంలో తమకు లభించిన 'రశీదు'లు నిబంధనల అతిక్రమణ జరిగిందనడానికి కీలక ఆధారాలని సీఐడీ తెలిపింది.మార్గదర్శి భారీ స్కాం జరిగిందని సీఐడీ చీఫ్ ఎన్ సంజయ్ ప్రెస్ మీట్లు పెట్టి ఆరోపిస్తున్నారు.గతంలో ఢిల్లీలో పెట్టారు. రెండు రోజుల కిందట హైదరాబాద్‌లో పెట్టారు. మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ ను హైదరాబాద్‌లో ఆగస్టు 31, 1962న స్థాపించారు. నాలుగు రాష్ట్రాలలో మొత్తం 108 శాఖలను కలిగి ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో శాఖలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం శాఖల సంఖ్య 37 కాగా 2,351 చిట్ గ్రూపులు ఉన్నాయి 1.04 లక్షల మంది చందాదారులు ఉన్నారు. 2021-22 ఆర్థిక సంవత్సరానికి, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో వార్షిక టర్నోవర్ రూ. 9,677 కోట్లుగా ఉంది. డిపాజిట్లు మళ్లిస్తున్నారని సీఐడీ..అసలు డిపాజిట్లే తీసుకోడం లేదని మార్గదర్శి వాదిస్తున్నాయి.

# పవన్ కామెంట్స్ తో ప్రకంపనలు

**విజయవాడ :**

వారాహి యాత్ర మొదలైనప్పటి నుంచి జనసేనాని పవన్ కళ్యాణ్ తన పవర్ ఫుల్ వ్యాఖ్యలతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నారు. ముఖ్యంగా కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై ఆయన విరుచుకుపడిన తీరు, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే బదులివ్వడం, దానికి కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం స్పందించడం అన్నీ ఆసక్తికరంగా మారాయి. పదునైన వ్యాఖ్యలతో ఊపు మీదున్న జనసేనాని పవన్ ఈసారి కాకినాడ నుంచి పోటీ చేసే ఆలోచనలో ఉన్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇక ద్వారంపూడి కూడా తనపై కాకినాడ నుంచి పోటీ చేయాలని సవాల్ విసిరారు. పవన్ కల్యాణ్ గతంలో తన ఎన్నికల అరంగేట్రంలో రెండు నియోజకవర్గాల నుండి వైజాగ్‌లోని గాజువాక, భీమవరం నుండి కూడా పోటీ చేసి విఫలమయ్యారు. ఒశ్రీబనీ తన ఓటమి కోసం రాజకీయ ప్రత్యర్థులు దాదాపు రూ.200 కోట్లు ఖర్చు చేశారని ఆయన ఇప్పుడు ఆరోపించారు. ఇక ఇప్పుడు వైజాగ్ పైనే ఎక్కువ ఫోకస్ పెట్టడంతో గత రెండు నియోజక వర్గాలను పవన్ టచ్ చేయకపోవచ్చు అని పలువురు అనుకుంటున్నారు. ఇదే విషయం గురించి ప్రశ్నించినప్పుడు.. పవన్ ఒక ప్రముఖ దినపత్రికతో ఇలా అన్నారు. “నేను ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి మరికొంత సమయం తీసుకుంటాను, నేను ఇంకా ఏ నిర్ణయం తీసుకుంటాను” అని అన్నారు. ఎన్నికలకు ఏడాది కంటే తక్కువ సమయం ఉన్నందున, ఖచ్చితంగా నటుడు, రాజకీయ నాయకుడైన పవన్ వీలైనంత త్వరగా తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని ప్రకటించాల్సి ఉంటుంది. వచ్చేదే లే అంటున్న పార్టీలు చివరి వరకు పోటీ చేసే నియోజకవర్గం పేరు చెప్పకపోతే మళ్లీ మరో ఓటమి ఖాయమనే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. నారా చంద్రబాబు నాయుడికి కుప్పం ఎలా ఉందో, వైఎస్ జగన్ పులివెందుల నుంచి ఎలా పోటీ చేస్తారో అలాగే ఆంధ్రప్రదేశ్‌లో పవన్ కళ్యాణ్‌కు సొంత నియోజకవర్గం ఉండాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టి అతను ఒక దానికి కట్టుబడి ఉండాల్సి ఉంటుంది. గాజువాక, భీమవరం, కాకినాడ టౌన్‌లలో కాపు ఓటర్లు మెజారిటీ ఉన్నారు. అయితే కాపు సెంటిమెంట్ గతసారి పవన్ కళ్యాణ్‌కు ఉపయోగపడలేదు. కాబట్టి ఈ కులాల లెక్కల కంటే తటస్థ ఓటర్లు ఉన్న నియోజకవర్గాన్ని ఎంచుకోవడం పవన్‌కు మంచిదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# టీడీపీ వైఖరిపై కమలనాధుల్లో సందేహాలు

**విజయవాడ :**

బీజేపీకి చేరువ కావాలని భావిస్తున్న తెలుగుదేశం పార్టీ వైఖరిపై కమలనాధుల్లో ఇంకా సందేహాలు వీడలేదు. రెండు రాష్ట్రాల్లో టీడీపీతో అనుసరించాల్సిన వైఖరిపై స్పష్టత కొరవడింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటును అందిపుచ్చుకోవాలనే ఆలోచన బీజేపీలో కూడా ఉండటంతో పొత్తులపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో బిజేపితో తెలుగుదేశం పార్టీ పొత్తుల వ్యవహారంపై సస్పెన్స్ కొనసాగుతోంది. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం బీజేపీతో–టీడీపీ పొత్తు అనివార్యమైతే అది ఏపీకి మాత్రమే పరిమితమవుతుందని చెబుతున్నారు.తెలంగాణలో టీడీపీ ఓటు బ్యాంకును తమకు అనుకూలంగా మార్చుకోవాలని తెలంగాణ బీజేపీ నేతలు భావిస్తున్నా దానిపై బీజేపీ అధినాయకత్వం సానుకూలత వ్యక్తం చేయలేదని చెబుతున్నారు. తెలంగాణలో టిడిపితో బంధం కేవలం “సానుకూల వైఖరి, సందేశాల” వరకే బిజేపి పరిమితం అవుతుందని చెబుతున్నారు.ఏపిలోని జగన్ ప్రభుత్వానికి కేంద్రం ఇతోదికంగా ఆర్థిక సహాయం అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు కేంద్రం ఆర్థిక సహకారం కొనసాగుతుందని బిజేపి వర్గాలు చెబుతున్నాయి. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వైసీపీతో తెగదెంపులు చేసుకోకుండా జాగ్రత్త పడుతున్నట్లు చెబుతున్నారు.ఏపీ తెలంగాణలో ఎన్నికల పొత్తులు, రాజకీయ అవగాహనలు పూర్తిగా మోదీ కనుసన్నల్లోనే జరుగుతున్నాయని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రధాని మోడి ఎవరితోనూ నేరుగా సంప్రదింపులు జరిపే అవకాశం లేకపోయినా, ఆయన ఆలోచనలకు అనుగుణంగానే ఏ నిర్ణయమైన ఉంటుందని చెబుతున్నారు.తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి ఎన్నికల బరిలో దిగాలనే ప్రతిపాదనలపై బీజేపీలోని ఓ వర్గం వ్యతిరేకిస్తోంది. చంద్రబాబు తమను గతంలో “వెన్నుపోటు” పొడిచారని, మిత్రధర్మానికి విరుద్ధంగా వ్యవహరించారని ఆ వర్గం ఆరోపిస్తోంది. ఇప్పుడు మళ్లీ ఎన్నికల్లో వైసీపీ వ్యతిరేక ఓటు బ్యాంకును అందుకోడానికి బీజేపీని కలుపుకుపోవాలనే చంద్రబాబు వ్యూహాలకు “చెక్” పెట్టేలా నిర్ణయాలు ఉండాలని చెబుతున్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో టీడీపీ అవగాహన కుదిరినా,గతంలో మాదిరి అభ్యర్థుల ఎంపిక నుంచి ఎన్నికల ప్రచారం వరకు అన్నిట్లో జోక్యం చేసుకునే విధానాలకు స్వస్తి పలకాలని బీజేపీ భావిస్తోంది. బీజేపీకి కేటాయించే స్థానాల్లో టీడీపీ నాయకుల జోక్యం, డమ్మీలను పోటీలో ఉంచడం వంటి చర్యలపై అప్రమత్తంగా ఉండాలనే సూచనలు కూడా ఆ పార్టీ నేతలు అంతర్గత సంభాషణల్లో చెబుతున్నారు.ఏపీలో టిడిపిని వ్యూహాత్మకంగా వినియోగించుకోవడం వరకే పరిమితం కావాలని ఆ పార్టీ ఆలోచనగా కనిపిస్తోంది. “అన్ని జాగ్రత్తలతో” బాబుతో పొత్తులు కుదుర్చుకునే అవకాశాలు లేకపోలేదని బీజేపీ నేతలు చెబుతున్నారు. మాజీ సిఎం కిరణ్‌కుమార్ రెడ్డి తరహాలో బీజేపీలోకి త్వరలో మరికొంత మంది నాయకుల్ని చేర్చుకోవడం ద్వారా బలమైన అభ్యర్థుల్ని పోటీలోకి దింపాలని బీజేపీ భావిస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ 10 లోకసభ స్థానాలు, 20 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయడానికి బిజేపి సమాయత్తం అవుతోంది. అదే సమయంలో బీజేపీలో ఉంటూ టీడీపీకి అనుకూలంగా వ్యవహరించే నేతలకు చెక్ పెడతారని ప్రత్యర్థులు చెబుతున్నారు.పైకి బిజేపి నేతలుగా కనిపిస్తూ, టిడిపి క్షేమాన్ని కోరుకునే వారికి ఈసారి ఎన్నికల్లో బిజేపి అభ్యర్థులుగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వకూడదని పార్టీ అగ్ర నాయకత్వం భావిస్తున్నట్లు చెబుతున్నారు. బిజేపిలోకి వచ్చిన మాజీ టిడిపి నేతలకు తిరిగి చంద్రబాబే అవకాశం ఇవ్వాలని వైరివర్గం నేతలు చెబుతున్నారు. బిజెపి అభ్యర్థులను కూడా నిర్ణయించే పెత్తనాలను ఇప్పుడు ఒప్పుకునే పరిస్థితులు లేవంటున్నారు.

# 30 కోట్ల లాస్ నేనే భరించా

**రాజమండ్రి:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అధికార వైసీపీ ప్రభుత్వానికి, తెలుగు చిత్రసీమలో అగ్ర కథానాయకుడు జనసేనాని పవన్ కళ్యాణ్కి మధ్య పరిస్థితి ఉప్పూ నిప్పు అన్నట్లు ఉంది. రెండు రాష్ట్రాల ప్రజలకు ఆ సంగతి తెలుసు. రాజకీయంగా మాత్రమే కాదు... సినిమాల పరంగానూ పవన్ కళ్యాణ్ మీద వైసీపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. రాజకీయాల్లోకి వెళ్ళిన కొత్తల్లో పవన్ కళ్యాణ్ సినిమాలు అసలు చేయలేదు. 'వకీల్ సాబ్'తో ఆయన మళ్ళీ సినిమాలు స్టార్ట్ చేశారు. ఆ సినిమా విడుదల సమయంలో ఏపీ ప్రభుతం నుంచి కఠిన పరిస్థితులు ఎదురు అయ్యాయి. వంద రూపాయలకు పైగా ఉన్న టికెట్ రేటును తగ్గించారు. నేల టికెట్ రేటు అయితే ఐదు, పది మంది రూపాయలకు తీసుకు వచ్చారు. టికెట్ రేట్లు తగ్గించడమే కాదు... ప్రతి థియేటర్ దగ్గర ప్రభుత్వ నిబంధలనకు లోబడి టికెట్స్ రేట్స్ అమ్ముతున్నారో? లేదో? అని చెక్ చేయడానికి ప్రభుత్వ అధికారులను సైతం నియమించారు. టికెట్ రేట్స్ తగ్గించడం వల్ల తనకు 30 కోట్ల రూపాయలు లాస్ వచ్చినట్లు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ''ఏపీలో అధికార పార్టీకి వ్యతిరేకమైన వారు ఎవరూ వ్యాపారం చేయకూడదనే పరిస్థితి ఉంది. పారిశ్రామిక వేత్తలకు వెయ్యి కోట్లు పోతే... నాకు రూ. 30 కోట్లు లేదంటే రూ. 40 కోట్లు పోతున్నాయి. 'వకీల్ సాబ్', 'భీమ్లా నాయక్' సినిమాల సమయంలో టికెట్స్ రేట్స్ తగ్గించారు. ఆ రెండు సినిమాలు పెద్ద హిట్. పది రూపాయలు టికెట్ పెడితే ఎప్పటికి పెట్టుబడి వస్తుంది? ఆ రెండు సినిమాలకు ఏపీ వరకు నష్టం వచ్చింది. ఆ భారం రూ. 30 కోట్లు నేనే భరించాను” అని ఓ ప్రముఖ దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ చేతిలో నాలుగైదు సినిమాలు ఉన్నాయి. అయితే... వాటిలో మేనల్లుడు సాయి ధరమ్ తేజ్, ఆయన కలిసి నటించిన 'బ్రో' సినిమా ముందుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ సినిమా విషయంలో ఇబ్బందులు ఏమైనా తలెత్తుతాయా? అనే సందేహం నెలకొంది. జూలై 28న ఈ సినిమా విడుదల కానుంది.పవన్ కళ్యాణ్ ఏపీ ప్రభుత్వ టికెట్ విధానంపై కామెంట్స్ చేయడంతో 'బ్రో' విషయంలో కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది. ఈ చిత్రానికి నటుడు సముద్రఖని దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. దీనికి టీజీ విశ్వప్రసాద్ నిర్మాత. ఇందులో కేతికా శర్మ, ప్రియా ప్రకాశ్ వారియర్ హీరోయిన్లు. బాలీవుడ్ బ్యూటీ ఊర్వశీ రౌతేలా ప్రత్యేక గీతం చేశారు. 'బ్రో' కాకుండా హరీష్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్ భగత్ సింగ్', సుజీత్ దర్శకత్వంలో 'ఓజీ', క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో 'హరిహర వీరమల్లు' సినిమాలు చేస్తున్నారు పవన్ కళ్యాణ్. ఆ సినిమా షూటింగులు శరవేగంగా జరుగుతున్నాయి.

# ఏపి కొత్త డీజీపీ ఎవరు...

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ డీజీపీ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్రానికి పూర్తి స్థాయి డీజీపీని నియమించేందుకు వైసీపీ సర్కారు కసరత్తు ప్రారంభించింది. ప్రస్తుత డీజీపీతో పాటు మరో ఐదారు పేర్లను యూపీఎస్సీకి సిఫార్సు చేసినట్లు అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ డీజీపీ నియామకం వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. గత ఏడాది ఫిబ్రవరి 19న ఆంధ్రప్రదేశ్ డీజీపీగా కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అప్పటికే ఏడాది సర్వీస్ ఉన్న దామోదర్ గౌతమ్ సవాంగ్ స్థానంలో అనూహ్యంగా 2022 ఫిబ్రవరి 15న రాజేంద్రనాథ్ రెడ్డిని డిజిపిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ క్రమంలో 36ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న సవాంగ్ ఏడాదికి పైగా సర్వీసు మిగిలి ఉండగానే స్వచ్ఛంధ పదవీ విరమణ చేశారు.పదవీ విరమణకు ముందే సవాంగ్‌కు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్‌గా నియమించాలని నిర్ణయించారు. 2022 ఫిబ్రవరి 19న రాజేంద్రనాథ్ పూర్తి అదనపు హోదాలో డీజీపీగా బాధ్యతలు చేపట్టారు.మరోవైపు రాజేంద్రనాథ్ రెడ్డి నియామకాన్ని యూపీఎస్సీ అమోదించాల్సి ఉంది. ఈ క్రమంలో మరో ఐదు పేర్లతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ నియామకం కోసం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. . రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిన వారిలో 1987 బ్యాచ్‌కు చెందిన ఏఆర్. అనురాధ, 1989 బ్యాచ్‌కు చెందిన ద్వారకా తిరుమల రావు, 1991కు చెందిన మహమ్మద్ హసన్ రజా, 1992 బ్యాచ్‌కు చెందిన హరీష్ కుమార్ గుప్తా, పి.సీతారామాంజనేయులు, కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి పేర్లు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.1990 బ్యాచ్‌కు చెందిన అంజనీ కుమార్‌తో పాటు అంజనా సిన్హాలను రాష్ట్ర విభజనలో ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయించినా కోర్టు ఉత్తర్వులతో తెలంగాణలో కొనసాగుతున్నారు. దీంతో వారి పేర్లను సీనియారిటీ ఆధారంగా పరిగణలోకి తీసుకోలేదు. 1989 బ్యాచ్‌కు చెందిన ఏబి. వెంకటేశ్వరరావుపై పలు ఆరోపణలతో ప్రభుత్వం శాఖాపరమైన చర్యలు తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై ఆయన న్యాయపోరాటం చేస్తున్నారు.1987 క్యాడర్‌కు చెందిన అనురాధకు ఈ ఏడాది అక్టోబర్ వరకు పదవీ కాలం ఉంది. అక్టోబర్ నాటికి సార్వత్రిక ఎన్నికల హడావుడి కూడా మొదలైపోతుంది. డీజీపీగా అనురాధ వైపు ప్రభుత్వం మొగ్గు చూపితే మార్చి, ఏప్రిల్ నెలల్లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నందున పదవీ కాలం పొడిగింపుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి కోరాల్సి ఉంటుందని చెబుతున్నారు. యూపీఎస్సీ షార్ట్ లిస్ట్‌లో స్థానం దక్కించుకుని, రాష్ట్ర ప్రభుత్వం అమోదిస్తే ఏపీకి మొదటి మహిళా డీజీపీ అయ్యే అవకాశం అనురాధకు ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆమె వైపు ఎంతవరకు మొగ్గు చూపుతుందో తెలీదు.1989బ్యాచ్‌కు చెందిన ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలకు 2025 వరకు పదవీ కాలం ఉంది. ఆయన కూడా డీజీపీ పదవి కోసం తీవ్రంగానే ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.1991 బ్యాచ్‌కు చెందిన అధికారుల్లో డీజీపీ పదవికి అర్హులైన వారిలో మాదిరెడ్డి ప్రతాప్,మహమ్మద్ హసన్ రజాలు ఉన్నారు.వీరిలో రజా పదవీ కాలంలో జులైతో ముగియనుంది. మాదిరెడ్డి ప్రతాప్‌కు 2026వరకు వ్యవధి ఉంది. 92 బ్యాచ్‌కు చెందిన మరో సీనియర్ అధికారి హరీష్ కుమార్ గుప్తాకు 2025వరకు పదవీ కాలం ఉంది.1992 బ్యాచ్‌కు చెందిన పిఎస్సార్ ఆంజనేయులు, ప్రస్తుత డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిల పేర్లు ప్రధానంగా పొలిటికల్, బ్యూరోక్రాట్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. డీజీపీగా ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డి ఏడాదికి పైగా ఆ పదవిలో ఉన్నారు. మరో అధికారి పిఎస్సార్ ఆంజనేయులుకు 2026 ఆగష్టు వరకు పదవీ కాలం ఉంది. ప్రస్తుతం నిఘా విభాగాధిపతిగా ఉన్న సీతారామాంజనేయులు పేరును కూడా డీజీపీ రేసులో కొట్టిపారేయలేమని చెబుతున్నారు. యూపీఎస్సీ సిఫార్సు చేసే పేర్ల జాబితాలో ఉండే ముగ్గురిలో ఒకరిని రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకోవాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎవరి వైపు మొగ్గు చూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.రానున్నది ఎన్నికల ఏడాది కావడంతో ప్రభుత్వానికి డీజీపీ నియామకం అత్యంత కీలకం కానుంది. ఓ వైపు శాంతిభద్రతలను అదుపు చేయడంతో పాటు ఎన్నికలను సమర్థంగా నిర్వహించాల్సిన అవసరం కూడా ఉంటుంది. ముఖ్యమంత్రి అంతరంగంలో ఎవరి వైపు మొగ్గు చూపుతారనే దానిపై అధికార వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ప్రస్తుత డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిని పూర్తి స్థాయిలో డీజీపీగా నియామకం కోసం లాంఛనాలు పూర్తి చేస్తారా, ఆయన స్థానంలో మరొకరి వైపు సిఎం జగన్మోహన్ రెడ్డి మొగ్గు చూపుతారా అనేది మరికొద్ది రోజుల్లో తేలి పోనుంది.

# ముద్రగడ లేఖ... వంద అనుమానాలు

**కాకినాడ :**

పవన్ కళ్యాణ్ తూర్పుగోదావరి జిల్లా పర్యటన కాపు ఓట్లను సంఘటితం చేస్తోందో, చీలుస్తోందో అర్థం కావడం లేదు. గత ఐదు రోజుల నుంచి జరుగుతున్న పవన్ వారాహి పర్యటనలో పవన్ లాంగ్వేజ్, బాడీ లాంగ్వేజ్ చర్చనీయాంశం అవుతున్నాయి. జనసేనాని భాష పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ముద్రగడ పద్మనాభం నిన్న ఒక బహిరంగ లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఈ లేఖలో ముద్రగడ పవన్ భాష ను ఆక్షేపించారు. 'కింద కూర్చోబెడతా, గుండు కొట్టిస్తా'లాంటి మాటలు నాయకుడు వాడాల్సిన మాటలు కాదని ముద్రగడ హితవు పలికారు. దశాబ్దాల పాటు కాపుల హక్కుల కోసం పోరాడుతున్న నాయకుడిగా ముద్రగడకు గోదావరి జిల్లాల్లో మంచి పేరు ఉంది. ఆంధ్రాలో రాజకీయం వేడెక్కుతున్న వేళ ఆయన విడుదల చేసిన బహిరంగ లేఖ ఆంధ్రప్రదేశ్ లో కొత్త వివాదానికి తెర తీసింది. ఆంధ్ర రాజకీయమంతా ముద్రగడ బహిరంగ లేఖ చుట్టూనే తిరిగింది. సీనియర్ కాపు నాయకుడు, మాజీ మంత్రి చేగొండి హరి రామ జోగయ్య ముద్రగడ లేఖ పై మండిపడ్డారు. 'తనకు అధికారం ఇవ్వాలని ఒకవేళ తాను బాగా పనిచేయలేక పోతే రెండేళ్లలోనే పదవి నుంచి దిగిపోతాన'ని అన్న పవన్ మాటలపై ఆంధ్ర ప్రదేశ్ లోని కాపు సామాజిక వర్గం సంతృప్తి ప్రకటించిందని ఆయన చెప్పారు. ముద్రగడ గతంలో కాపుల కోసం ఉద్యమాలు చేశారని అనుకున్నానని, కానీ అవి రాజకీయ లబ్ధి కోసం చేశారని ఇప్పుడు అర్థమవుతోందని హరి రామజోగయ్య విమర్శించారు. ఇలా పవన్ వైఖరిని ఆయన సమర్థించారు. అయితే పవన్ భాషపై ఎలాంటి ప్రస్తావన లేకపోవడం విశేషంముద్రగడ లేఖని సమర్థిస్తున్న కాపు నాయకులు కూడా ఉన్నారు. ఈ లేఖపై కొంతమంది నాయకులు ఉలిక్కిపడడం ఆశ్చర్యంగా ఉందని కాపు సమాఖ్య జాతీయ అధ్యక్షుడు నరహరిశెట్టి శ్రీహరి పేర్కొన్నారు. రాష్ట్రంలో వంగవీటి మోహన రంగా తర్వాత ఆ స్థాయిలో కాపుల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి ముద్రగడ అని శ్రీహరి కితాబిచ్చారు. పవన్ మంచి కోరుతూ ముద్రగడ లేఖ రాశారని, దానిని గ్రహించకుండా కొంతమంది సరిగ్గా లేదని ఆయన పరోక్షంగా హరి రామ జోగయ్యని విమర్శించారు. ఈ కాపు రాజకీయాన్ని తెలుగు దేశం పార్టీ మౌనంగా పరిశీలిస్తోంది. గతంలో ఇలాంటి పరిస్థితి ఎదురైతే ఆ పార్టీలోని కాపు నేతలు పవన్ కి మద్దతుగా మాట్లాడేవారు. ఇప్పుడు వారెవరూ స్పందించక పోవడం విశేషం.


# 18 మంది ఎమ్మెల్యేలు ఎవరు

**విజయవాడ :**

ఎన్నికలకు కౌంట్‌డౌన్ మొదలైంది ఇక తొమ్మిదినెలలే సమయం ఉంది. మరోసారి టార్గెట్ గుర్తు చేసి మరీ ఎమ్మెల్యేలకు క్లాస్ పీకారు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి. 175 సీట్లు గెలవాల్సిందే అంటున్న సీఎం 18 మంది ఎమ్మెల్యేల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్టోబర్ వరకూ గడువు ఇచ్చి మరీ పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. బాగుంటే సరే? లేదంటే ఇంటికే అని వార్నింగ్ కూడా ఇచ్చారు. గ్రాఫ్ లేకపోతే మీకే కాదు పార్టీక్కూడా నష్టమే అంటూ సీరియస్ అయ్యారు అఓ.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు కార్యక్రమం అంత్యంత కీలకం అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్. మీ పనితీరు బాగోలేని పక్షంలో టిక్కెట్లు ఇవ్వను.... చివరిలో మీరు నన్ను బాధ్యుడిని చేయవద్దని ఎమ్మెల్యేలకు జగన్ స్పష్టం చేశారు. కొన్ని మీడియా సంస్థలు మనకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయని ఇందుకు దీటుగా సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా మనం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను ఉపయోగించుకొని అబద్దాలు, విషప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అలాగే రెండు రోజుల్లో ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరూ ఛాలెంజ్‌గా తీసుకోవాలని సూచించారు. ప్రతీ సచివాలయానికి ఎమ్మెల్యే, అధికారులు వెళ్లి కూర్చొని ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. వారు అడిగిన ప్రతీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేలకు స్పష్టం చేశారు. జనం అడిగిన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. అధికారులు కూడా వాటిని పరిష్కరించాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.జఅఖ వర్క్‌షాపులో సీఎం జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో దపగడపకూ కార్యక్రమం అత్యంత కీలకం అన్నారు. ఇది అందరికీ చాలా ఉపయోగపడే కార్యక్రమం అన్నారు. దీని ద్వారా పనితీరు బాగుంటే ఎమ్మెల్యేలను కొనసాగిస్తామని, గ్రాఫ్ బాగోలేకపోతే అలాంటి వారిని కొనసాగించడం కుదరదని సీఎం జగన్ తేల్చి చెప్పారు. అలాంటి వారిని కొనసాగించడం వల్ల వాళ్లకీ నష్టం, పార్టీకీ కూడా నష్టం వాటిల్లితుందని సీఎం జగన్ చెప్పారు. గడపగడపకూ కార్యక్రమం వల్ల గ్రాఫ్ పెరుగుతుందన్నారు. అలా జరగకపోతే.. మార్చక తప్పని పరిస్థితి వస్తుందని చెప్పారు. సర్వేలో ఆయా ఎమ్మెల్యేల గ్రాఫ్ అనుకూలంగా లేకపోతే వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వలేమని స్పష్టం చేశారు.కొన్నికోట్ల మంది మనపై ఆధారపడి ఉన్నారని సీఎం జగన్ స్పష్టం చేశారు. గడగడపకు సర్వే ఆధారంగా కోట్ల మంది పేదవాళ్లకు మంచి జరుగుతుందన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు పనితీరు బాగోలేకపోతే? కొనసాగించడం వల్ల వాళ్లకీ నష్టం, పార్టీకీ కూడా నష్టమే అన్నారు. అంతేకాదు..కోట్లమంది పేదలకు కూడా నష్టం జరుగుతుందన్నారు. సర్వే చేసినప్పుడు మీమీ గ్రాఫ్‌లు బలంగా ఉండాలి. దీనికోసం గడపగడపకూ కార్యక్రమం ఉపయోగపడుతుంది. ప్రజలకు చేరువుగా ఉండడానికి గడగడపకు బాగా ఉపయోగపడుతుందన్నారు. దీనివల్ల మీ గ్రాఫ్ పెరగుతుంది. ఇంతకుముందున్నా.. బ్రహ్మాండమైన మెజార్టీలు తిరిగి మనకే రావాలన్నారు సీఎం జగన్. అందుకే గడపగడపకూ కార్యక్రమాన్ని మనం సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు.తీవ్రమైన ఎండల వల్ల కొన్ని ఇబ్బందులున్నాయన్న విషయం వాస్తవే అన్నారు సీఎం జగన్. ఇకమీదట గడపగడపకూ కార్యక్రమం ముమ్మరం కావాలన్నారు. సర్వేలు అనుకూలంగా లేకపోతే, టిక్కెట్లు ఇవ్వకపోతే.. నన్ను బాధ్యుడ్ని చేయొద్దని సూచించారు. రాజకీయాలను సీరియస్‌గా తీసుకోవాలని, గడపగడపకూ కార్యక్రమాన్ని కూడా అంతే సీరియస్‌గా తీసుకోవాలన్నారు. వచ్చే 9 నెలలు అత్యంత కీలకంకానున్నాయని చెప్పారు. మనం ఖచ్చితంగా గెలవాలి.. 175కి 175 సీట్లు రావాలంటూ పార్టీ శ్రేణులకు సీఎం జగన్ పిలుపునిచ్చారు.

## రౌడీ షీటర్ హత్య

**విశాఖపట్నం**



రాజన కన్నబాబు అనే రౌడీషీటర్ దారుణ హత్య కు గురయ్యాడు. మృతుడు అనకాపల్లి మండలం ఊడేరు రహదారి సమీపంలో హత్య జరిగింది. విశాఖ నగర్ పోలీసులు రెండేళ్ల క్రితం కన్నబాబును నగర బహిష్కరణ చేసారు. దాంతో అతను అనకాపల్లి గాంధీ నగరంలో తల్లితోపాటు నివాసం ఉంటున్నాడు. కన్నబాబు విశాఖ ఉమ్మడి జిల్లాల్లో భూ దందాలు, సెటిల్మెంట్లు, కిడ్నాప్, హత్య కేసుల్లో నిందితుడిగా వున్నాడు.

## కాంగ్రెస్ నేతల అరెస్టుదుర్మార్గం

**హైదరాబాద్**

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీ నిరసనలు వ్యక్తం చేసే హక్కు ఉంటుంది. ప్రజల హక్కులను కాలరాసే విధంగా కేసీఆర్ ప్రవర్తిస్తున్నారని ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ నాయకులను అరెస్టులు చేయడం దుర్మార్గం. అప్రజాస్వామికంగా ప్రవర్తిస్తే తగిన గుణపాఠం చెపుతాం. అరెస్టులు చేసిన నాయకులను, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని అన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

**మహేశ్వరం**

రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం ఆదేశానుసారం ఈఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు మహేశ్వరం నియోజకవర్గం నాదర్గుల్ గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి అనంతరం దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం మేయర్ పారిజాతా నరసింహారెడ్డి మాట్లాడుతూ దశాబ్ద ఉత్సవాల్లో పేరుతో ప్రజల ధనాన్ని బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు వాడుకుంటున్నారని అలాగే మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగడాలు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమరేందర్ రెడ్డి, బంగారి బాబు,హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భట్టిని పరామర్శించిన పొంగులేటి

**నల్గొండ**

నల్లగొండ జిల్లా కేతేపల్లి పాదయాత్ర శిబిరం వద్ద అస్వస్థతకు గురైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ను ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పరామర్శించారు..

## శ్రీచైతన్య స్కూల్లో పుస్తకాలు అమ్మకం

**విజయనగరం**

బొబ్బిలి పట్టణంలో ఉన్న శ్రీచైతన్య స్కూల్లో యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలను అమ్ముతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్మడంతో ఎస్ఎఫ్ఐ నేతలు పుస్తకాలు అమ్మకాన్ని అడ్డుకున్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పుస్తకాలు అమ్మకూడదు. నిబంధనలను శ్రీచైతన్య స్కూల్ యాజమాన్యం ఉల్లంఘించి అధిక ధరలకు పుస్తకాలను అమ్ముతున్నారు. అధిక ధరలకు పుస్తకాలు అమ్మి తల్లిదండ్రులను దోపిడీ చేయడంతో ఎస్ఎఫ్ఐ నాయకులు కె. మణికుమార్, కె. డేవిడ్, బి.తేజ, కె. శ్రీను, ఎన్. కోటి అడ్డుకున్నారు. శ్రీచైతన్య స్కూల్లో పుస్తకాలు అమ్మకాలపై విద్యాశాఖ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. శ్రీచైతన్య దోపిడీకి విద్యాశాఖ అధికారులు కొమ్ముకాస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్మి తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్న శ్రీచైతన్య స్కూల్ ను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## కూర్మావతారంగా శ్రీజగన్నాథుడి దర్శనం

**ఏలూరు**

ద్వారకాతిరుమలలో కూర్మావతారంగా శ్రీజగన్నాధస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. పురాతన ఆలయమై, శ్రీవారి ప్రధాన ఆలయానికి దత్తత దేవాలయమైన ఈ ఆలయంలో జగన్నాథ రథోత్సవాలను పురస్కరించుకుని స్వామివారు రోజుకో అలంకారంలో భక్తజనులను కటాక్షిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం శంఖు, చక్రాలను ధరించి గదాదారియై అభయహస్తాన్ని ప్రసాదిస్తున్న అలంకారంలో ఉన్న జగన్నాథుని పలువురు భక్తులు దర్శించు కున్నారు.

## కాంగ్రెస్ వినూత్న నిరసన

**నిజామాబాద్**

దశాబ్ది ఉత్సవాలను వ్యతిరేకిస్తూ తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసనలకు పిలుపునిచ్చింది.ఇందులో భాగంగా నిజామాబాద్ లో వినూత్న నిరసన చేపట్టారు. నగరంలోని కాంగ్రెస్ భవన్ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు కేసీఆర్ దశావతారాలతో కూడిన దిష్టిబొమ్మ ను ఊరేగించి దగ్ధం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేస్తున్న 10 పథకాలు ఎక్కడా పూర్తి స్థాయిలో అమలు కాలేదని ఆ పార్టీ నాయకులు ఆరోపించారు. అటు బాల్కొండ లో జరిగిన నిరసన లో ఆ పార్టీ కిసాన్ కేత్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి పాల్గొన్నారు..

# పురుషుడుగా మారుతున్న సీఎం కూతురు

**కోలకత్తా :**

ఆమె పేరు సుచేతన భట్టాచార్య. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య కుమార్తె. ఆమె వయసు ప్రస్తుతం 41 సంవత్సరాలు. తాను పుట్టుకతో మహిళనే అయినప్పటికీ.. చిన్నప్పటి నుంచి మానసికంగా పురుషుడి లాగానే జీవిస్తోంది. అయితే మానసికంగానే కాకుండా శారీరకంగానూ పురుషుడిగా మారాలని ఇటీవల ఆమె నిర్ణయించుకుంది. ఇదే విషయంపై న్యాయ నిపుణులు, వైద్యులు, ఇతర నిపుణుల సలహాలు తీసుకున్నారు. వాటికి సంబంధించిన విషయాలను ఆమె మీడియాతో పంచుకున్నారు. దీంతో తాను లింగ మార్పిడి చేయించుకునేందుకు సిద్ధమైనట్లు సుచేతన భట్టాచార్య వెల్లడించారు.సుచేతన భట్టాచార్య.. ఇటీవల నిర్వహించిన ఎల్జీబీటీక్యూ వర్క్షాప్నకు హాజరయ్యారు. ఆ తర్వాత పుట్టినప్పటి నుంచి తాను పురుషుడిగా భావిస్తూ.. పురుషుడిగానే జీవిస్తున్న ఆమెకు అదే నమ్మకం మరింత బలపడింది. దీంతో 41 ఏళ్ల వయసులో లింగ మార్పిడి ఆపరేషన్ చేయించుకోవాలని నిర్ణయించుకున్నారు. దీని వల్ల మానసికంగానే కాకుండా శారీరకంగా కూడా పురుషుడిలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు వెల్లడిం చారు. అయితే తాను పురుషుడిగా మారిన తర్వాత తన పేరును సుచేతన భట్టాచార్య నుంచి సుచేతన్గా మార్చుకోనున్నట్లు తెలిపారు. అయితే అందు కోసం సంబంధిత న్యాయ, వైద్య సలహాలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.తన జీవితానికి సంబంధించిన అన్ని నిర్ణయాల లాగానే మహిళ నుంచి పురుషుడిగా మారాలనే నిర్ణయాన్ని తానే స్వయంగా తీసుకున్నట్లు సుచేతన భట్టాచార్య తెలిపారు. ఎల్జీబీటీక్యూ ఉద్యమంలో భాగంగానే పురుషుడిగా మారుతున్నట్లు ఆమె వెల్లడించారు. అదే సమయంలో ప్రతిరోజూ ట్రాన్స్ మ్యాన్గా తాను ఎదుర్కొంటున్న సామాజిక వేధింపులను తట్టుకునేందుకు లింగ మార్పిడి ఆపరేషన్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే తాను మానసికంగా పురుషుడి నని భావిస్తున్నానని.. ఈ లింగ మార్పిడి ఆపరేషన్ పూర్తి అయితే శారీరకంగా కూడా పురుషుడి లాగే ఉంటానని స్పష్టం చేశారు. తాను తన ఇష్టపూర్వకం గా ఈ నిర్ణయం తీసుకున్నానని.. ఈ విషయంపై ఎవరూ వివాదం కానీ.. రాద్ధాంతం కానీ చేయవద్దని సుచేతన భట్టాచార్య విజ్ఞప్తి చేశారు. తాను తీసుకున్న ఈ నిర్ణయం తన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు నుంచి ఎలాంటి సమస్య లేదని చెప్పారు. అయితే ఈ వివాదంలోకి తన తల్లిదండ్రులను లాగవద్దని మీడియాకు సూచించారు. చిన్నతనం నుంచి తన గురించి పూర్తిగా తెలిసిన తండ్రి తన నిర్ణయానికి మద్దతు ఇస్తారని భావిస్తున్నట్లు తెలిపారు.

# ఇడుపుల పాయకు రాహుల్ , సోనియా ?

**హైదరాబాద్:**

వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి రోజున షర్మిల తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయబోతున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఆ కార్యక్రమం కూడా అక్కడా ఇక్కడా కాకుండా ఏకంగా ఇడుపుల పాయలోనే జరుగుతుందని కాంగ్రెస్ వర్గాలు ప్రచారం చేస్తూండటం రాజకీయంగా సంచలనం సృష్టించేదే. నిజమో కాదో అధికారికంగా ప్రకటించేదాకా స్పష్టత లేదు కానీ.. నిజంగానే ఇలాంటి పరిణామం జరిగితే మాత్రం.. తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో కాంగ్రెస్ భారీ వ్యూహంతో రంగంలోకి దిగుతుందని అనుకోవచ్చంటున్నారు. జులై 8న వైఎస్ జయంతి సందర్భంగా రాహుల్ గాంధీ, సోనియా గాంధీలు కడపజిల్లాలోని ఇడుపులపాయకు రానున్నారని, అక్కడ వైఎస్ సమాధి వద్ద నివాళులు అర్పించనున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇదే జరిగితే వైఎస్ కుటుంబం మరలా కాంగ్రెస్ పార్టీకి దగ్గరవుతుందని అనుకోవచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కొంతమేర బలంగా ఉన్నప్పటికీ, ఏపీలో ఆ పార్టీ పూర్తిగా బలహీనపడింది. గత రెండు ఎన్నికల్లోనూ ఒక్కసీటును కూడా ఆ పార్టీ గెలుచుకోలేకపోయింది. మరి వైఎస్ కుటుంబం ఆ పార్టీతో కలిస్తే కాంగ్రెస్కు మళ్లీ పునర్వైభవం సాధ్యమౌతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు షర్మిల.. సొంతంగా పార్టీ నడపడం కన్నా జాతీయ పార్టీలో విలీనం చేయడం మంచిదని అనుకుంటున్నారు. కర్ణాటకకు చెందిన డీకే శివకుమార్ మధ్యవర్తిత్వంతో ఇప్పటికే చర్చలు పూర్తయ్యాయని చెబుతున్నారు. వైఎస్ఆర్ టీపీ అధ్యక్షురాలు షర్మిలకు రాహుల్ గాంధీ సన్నిహితుడు కేసీ వేణుగోపాల్ ఫోన్ చేసి మాట్లాడారని.. విలీనంపై ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని అంటున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎం గా ఉన్న రోజుల్లో నాటి ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీతో సత్సం బంధాలు ఉండేది. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు వైఎస్ఆర్ కీలక పాత్రను పోసించారు. పైగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చివరి కోరిక.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడం. ఈ కారణం చెప్పి షర్మిల పార్టీని విలీనం చేయవచ్చని భావిస్తున్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కాంగ్రెస్ లో విలీనం అయితే.. ఆ ప్రభావం రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉంటుంది. వైఎస్ .. తన జీవితాంతం కాంగ్రెస్ నే అంటి పెట్టుకుని ఉన్నారు. కాంగ్రెస్ వల్లే ఆయనకు అత్యున్నత పదవులు లభించాయి. అయితే ఆయన చనిపోయిన తర్వాత.. సోనియాపైనే జగన్ కుటుంబం దారుణ నిందలు మోపింది . వైఎస్ మరణం వెనుక సోనియా హస్తం ఉందని కూడా ఆరోపించారు. తమపై అక్రమ కేసులు పెట్టించారని కూడా విమర్శించారు. సొంత పార్టీ పెట్టి కాంగ్రెస్ ను పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేశారు. ఇప్పుడు వైఎస్ కుటుంబం నుంచే అదీ కూడా వైఎస్ వారసుల్లో ఒకరు కాంగ్రెస్ చేరడం చిన్న విషయం కాదని.. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఓటు బ్యాంక్ను దగ్గరకు తీసుకోవడానికి ఇవి ఇవి ఉపయోగపడాయని అనుకుంటున్నారు. ఇప్పటి వరకూ జూలై ఎనిమిదో తేదీన సోనియా, రాహుల్ ఇడుపులపాయకు వస్తారన్న క్లారిటీ లేదు. అదే జరిగితే మాత్రం.. తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ మళ్లీ పుంజుకోవడానికి ప్లాన్లు అమలు చేయడం ప్రారంభించిందని అనుకోవచ్చు.

# యువత చుట్టూ టీ రాజకీయాలు

**వరంగల్ :**

తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు యువత చుట్టూ తిరుగుతున్నాయి. యూత్ డిక్లరేషన్ పేరిట హామీల వర్షం కురిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల యువతను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి.తెలంగాణ రాజకీయ సమీకరణాలు రోజురోజుకూ మారి పోతున్నాయి. యువతను తమవైపు తిప్పుకోవడానికి ప్రధాన పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి. నోటిఫికేషన్ల విడుదలతో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని బీఆర్ఎస్ చెబుతోంది. కాంగ్రెస్ ఇప్పటికే యూత్ డిక్లరేషన్ ప్రకటించింది. ఈ హామీలతో యువత ఓట్ బ్యాంకు తమ ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నిస్తుంది. బీజేపీకి కూడా యువత లక్ష్యంగా ప్రణాళికలు చేస్తుంది. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో అధికారంలో బీఆర్ఎస్... ఆ హామీలు విస్మరించిందని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ పేరుతో యువతలో భరోసా నింపేందుకు ప్రయత్నిస్తుంది.టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం అయిన విషయం తెలిసిందే. పోటీ పరీక్షలను సక్రమంగా నిర్వహించలేదని విమర్శలు వచ్చాయి. పేపర్ల లీకేజీతో చాలా పరీక్షలు రద్దయ్యాయి. యువతను తమ వైపు తిప్పుకునేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం వరుసగా నోటిఫికేషన్లు విడుదల చేసినప్పటికీ లికేజీతో యువతలో గందరగోళం నెలకొంది. తెలంగాణలో 80 వేలకు పైగా ఖాళీలను భర్తీ చేస్తామని ఇప్పటికే సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఇందుకు సంబంధించి పలు నోటిఫికేషన్లు ఇప్పటికే వెలువడ్డాయి. పేపర్ల లికేజీతో ఈ నోటిఫికేషన్ల భర్తీ ప్రక్రియ కాస్త ఆలస్యంగా కొనసాగుతుంది. హైదరాబాద్ యువతకు ఉద్యోగాల కల్పనలో కీలకంగా మారింది. ఐటీ, ఫార్మా రంగాలతో పాటు ఇతర ప్రైవేట్ సంస్థలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తు?న్నామని బీఆర్ఎస్ ప్రభుత్వం చెబుతుందిఈ తరుణంలో కాంగ్రెస్ కూడా యువత లక్ష్యంగా హామీలు ఇస్తుంది. యువత కోసం కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ ప్రకటించింది. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తెలంగాణ యువతకు పార్టీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ సభలో ప్రియాంక గాంధీ విడుదల చేసిన డిక్లరేషన్ ఆసక్తిగా మారింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేసి తీరుతామని ప్రియాంక గాంధీ సరూర్ నగర్ సభలో తెలిపారు. తాము మాట తప్పితే తమను గద్దె దించాలని సూచించారు. యూత్ డిక్లరేషన్ కు జవాబుదారీగా ఉంటామని పేర్కొన్నారు. తను సోనియాగాంధీ కుమార్తెనని నిజాయితీతో ఈ మాటలు చెబుతున్నానని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. యూత్ డిక్లరేషన్ లో భాగంగా..తెలంగాణ తొలి, మలి విడత ఉద్యమాల్లో ప్రాణాలర్పించిన యువతీ, యువకులను అమరవీరులుగా గుర్తించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని ప్రకటించారు. దీంతో పాటుగా తల్లి, తండ్రి లేదా భార్యకు రూ 25 వేల అమర వీరుల గౌరవ పెన్షన్ ఇస్తామని ప్రకటించారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను ఎత్తివేయటంతో పాటుగా జూన్ 2న వారికి తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందిస్తామని యూత్ డిక్లరేషన్ లో వెల్లడించారు. దీంతో పాటుగా పార్టీ అధికారంలోకి వస్తే తొలి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి హామీ ఇచ్చారు. ప్రతీ ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి..సెప్టెంబర్ 17 లోగా నియామకాల పూర్తి చేస్తామని స్పష్టంగా పార్టీ ప్రకటించింది. నిరుద్యోగ యువతకు ఉద్యోగ..ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతీ నెలా రూ.4 వేల చొప్పున నిరుద్యోగ భృతి చెల్లింపు పైన హామీ ఇచ్చారు. ప్రత్యేక చట్టంతో టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి యూపీఎస్సీ తరహాలో పునరుద్దరిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. మరోవైపు బీజేపీ కూడా యువత ఓటు బ్యాంకుపై దృష్టి పెట్టింది. తెలంగాణలో అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. బిస్వాల్ కమిటీ నివేదిక ప్రకారం రెండు లక్షల ఖాళీల భర్తీ ప్రక్రియ చేపడతామని అంటోంది. ప్రతి సంవత్సరం ఉద్యోగాల ఖాళీల వివరాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి భర్తీ చేపడతామని తెలిపింది.తెలంగాణలో ప్రధాన పార్టీలు యువతే లక్ష్యంగా ప్రణాళికలు చేస్తున్నాయి. అయితే యువత ఎవరి డిక్లరేషన్ మెచ్చి ఓట్లు కురిపిస్తారో... వచ్చే ఎన్నికల వరకూ ఆగాల్సిందే.

## జులై 16న విశాఖ బీసీ గర్జన

**విశాఖపట్టణం**

జులై 16న విశాఖ బీసీ గర్జన నిర్వహిస్తున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ తెలిపారు. ఈ మేరకు విశాఖలో టిటిడి చైర్మన్ ఉత్తరాంధ్ర ఇంచార్జ్ వైవి సుబ్బారెడ్డి గారితో కలిసి తేదీ ఖరారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ గారికి స్వర్ణకంకణ దారణ జరుపుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన డిమాండ్లు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు కేంద్రంలో సమగ్ర కులగణనలో బీసీల కుల గణన బీసీలకు క్రిమిలేయరు ఎత్తివేత బీసీ ఏట్రాసిటీ ఏర్పాటు చేయాలని ప్రధాన డిమాండ్లపై కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

## అనాధ పిల్లలకు భోజనం, పుస్తకాల పంపిణి

**చందా నగర్**

;హోలీ ప్రిన్స్ ఫౌండేషన్ ,హెల్ టాటామని చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆద్వర్యం లో షేర్ లింగం పల్లి చందా నగర్ లో అనాధ, పేద పిల్లలకు భోజనం,నోట్ బుక్స్ పంపిణి చేసారు. కెనడాకు చెందిన ఫైనలిస్ట్ శ్రీలత జుజారే ఆహారాన్ని స్పాన్సర్ చేయగా హెల్ టాటామణి చారిటబుల్ ట్రస్ట్ చేర్మెన్ కాకుమాను జ్యోతి నోట్ బుక్స్ పుస్తకాలను ప్రోవైడ్ చేసారు. ఈ సందర్భంగా హోలీ ప్రిన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్పర్సన్ కొమ్ము ప్రవీణ్ కుమార్, హెల్ టాటామని చారిటబుల్ ట్రస్ట్ చేర్మెన్ కాకుమాను జ్యోతి మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆద్వర్యం లో పేదలు అనాదలకు కాలనుగునగా బట్టలు, ఆహారం,నిత్యావసర వస్తువులను అందిస్తున్నట్లు తెలిపారు. ఇక ముందు కూడా పేదల విషయం లో లో విద్య, వైద్యం తో పాటు వారి సమస్యలను తెలియ పరచినట్లయితే తమ సంస్థలు ముందుంతాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో పి.జగదీష్ కుమార్, పి.ఉషా రాణి, జి. జగదాంబ, పి.జ్యోష్న, బి.ప్రేమలత, కె. అన్నపూర్ణ యాదవ్, చ. శాంత కుమారి, పి.యాదమ్మ రాణి, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## నిర్మల్ పట్టణంలో కాంగ్రెస్ ర్యాలీ

**నిర్మల్**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలు ఉత్సవాలు కాదని, అవి దగా ఉత్సవాలని ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. టిపిసిసి పిలుపు మేరకు నిర్మల్ జిల్లా కేంద్రంలో దశాబ్ది ఉత్సవాలకు నిరసనగా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక భాగ్యనగర్ నుంచి మొదలైన ఈ ర్యాలీ ఈద్గం చౌరస్తా, శివాజీ చౌక్ మీదుగా పట్టణ ప్రధాన వీధుల గుండా కొనసాగి ఆర్డీవో కార్యాలయానికి చేరుకుంది అనంతరం ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ పార్టీ ప్రచారం ఈ ఉత్సవాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ ఉత్సవాలతో ప్రజలకు ఎలాంటి మేలు ఒరిగేది లేదన్నారు. దళితున్ని ముఖ్యమంత్రి చేస్తా అనడం ఒక దాగా అని, నిరుద్యోగ భృతి ఒక దగా అని, ఇలా అన్ని వర్గాల ప్రజలను ముఖ్యమంత్రి కేసీఆర్ దగా చేస్తున్నాడే తప్ప ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు మాత్రం చేయడం లేదని ఆరోపించారు. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

## మీర్ పేటలో దశాబ్ది ఉత్సవాలు

**రంగారెడ్డి**

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ చందనం చెరువు సమీపంలో అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అనంతరం బాలాపూర్ చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు.

మంత్రి మాట్లాడుతూ నేటి తెలంగాణ అమరవీరుల త్యాగ ఫలితం తెలంగాణ రాష్ట్రం తెలంగాణ ప్రజల కల సకారం అయిందని మంత్రి తెలిపారు సూర్యచంద్రులు ఉన్నంతకాలం తెలంగాణ రాష్ట్రం సాధన కోసం అమరులైన అందరిని చిరస్థాయిగా స్మరించుకుంటాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీపు లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్లు,ఉద్యమ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో భారీ వర్షం

**యాదాద్రి**

తెలంగాణా లోని ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయం సహా.. పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షంతో.. కొండ పైన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎండలకు తట్టుకేనెల వేసిన చలువ పందిళ్ళు కూలిపోగా.. టెంపుల్ పరిసరాల్లో భక్తులు పరుగులు తీశారు. అలాగే.. కొండ దిగువన కార్ పార్కింగ్ అంతా.. వరద నీటితో నిండిపోయింది. వైటీడీయే అధికారుల పనితీరుకు.. ఇది నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. వాహనదారులు లబో దిబో అంటున్నారు

# పార్టీకి తలనొప్పిగా మారిన ఎంపీ కామెంట్స్

**విశాఖపట్టణం:**

వైసీపీ అధినేత జగన్ విశాఖపై ఎన్నో ఆశలుపెట్టుకున్నారు. వచ్చే సెప్టంబరు నెల నుంచి తాను అక్కడి నుంచే కాపురం పెడతానని కూడా చెప్పేస్తున్నారు. పాలన కూడా అక్కడి నుంచేనని పదే పదే అంటున్నారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేయాలన్నది జగన్ లక్ష్యం. అయితే ఆ ఉద్దేశ్యం నెరవేరుతుందా? లేదా? అన్నది పక్కన పెడితే విశాఖ నేతలు జగన్ కు తలనొప్పిగా మారారు. ఏదో చేద్దామనుకుంటే... మరేదో అయ్యేలా ఉంది అక్కడి పరిస్థితి. జగన్ విశాఖలో పాలన ప్రారంభించే ముందే అనేక వివాదాలు నేతలు తెచ్చిపెడుతుండటం ఇప్పుడు పార్టీకి మాత్రమే కాదు ప్రభుత్వానికి.. స్వయంగా ముఖ్యమంత్రికి కూడా ఇబ్బందిగా పరిణమించింది. వ్యాపారమే.... విశాఖపట్నం పార్లమెంటు సభ్యుడు ఎంవీవీ సత్యనారాయణ స్వతహాగా బిల్డర్. ఆయన అంతకు ముందు కూడా విశాఖ కేంద్రంగానే కార్యకలాపాలు చేసుకునే వారు. అయితే ఆయన వ్యవహారశైలి జగన్ కు కూడా మింగుడు పడటం లేదు. బిజినెస్ కావాలా? పాలిటిక్స్ కావాలా? అంటే సత్యనారాయణ మాత్రం తనకు బిజినెస్ మాత్రమే కావాలని అనేరకంగా అనిపిస్తున్నారు. రాజకీయం కన్నా ఆయనకు వ్యాపారమే కలసి వచ్చి ఉండవచ్చు. సత్యనారాయణ రాజకీయాలను లైట్ గా తీసుకుని... బిజినెస్ ను సీరియస్ గా తీసకున్నారనిపిస్తుంది. అందుకే వ్యాపార వ్యవహారాల్లో తరచూ ఆయన కాంట్రవర్సీలో ఇరుక్కుంటున్నారు. పోటీ చేయాలన్న ఆలోచన... వచ్చే ఎన్నికల్లో తిరిగి పోటీ చేయాలన్న ఆలోచన ఎంవీవీలో కనిపించడం లేదు. తాను



పార్లమెంటు సభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్న విశాఖ నగరాన్ని వదిలి పొరుగురాష్ట్రమైన హైదరాబాద్ లో బిజినెస్ చేసుకుంటానని చెప్పడం పార్టీని డ్యామేజీ చేయడమే. ప్రభుత్వాన్ని కూడా ఇబ్బంది పెట్టడమే. కానీ ఎంవీవీ ఏమాత్రం సంకోచించడం లేదు. ఇటీవల ఆయన కుటుంబ సభ్యుల కిడ్నాప్ వ్యవహారం కూడా పార్టీకి ఇబ్బందికరంగా మారింది. వ్యాపార లావాదేవీల వల్లనే కిడ్నాప్ తతంగం జరిగినప్పటికీ అది రాజకీయంగా ప్రభుత్వానికి చుట్టుకుంది. పైగా తనకు ఇక్కడ మైనింగ్ కు అనుమతులు ఇవ్వడం లేదని ప్రభుత్వంపైనే ఎంవీవీ సత్యనారాయణ ఆరోపిస్తున్నారు. దీంతో వైసీపీ అధినేత జగన్ ఎంపీ ఎంవీవీపై సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా మాట్లాడుతున్న ఆయన తీరును వైసీపీ నేతలు తప్పు పడుతున్నారు. దీంతో విశాఖ పార్లమెంటు స్థానానికి వచ్చే ఎన్నికల్లో కొత్త అభ్యర్థిని జగన్ పోటీకి దింపుతారని భావిస్తున్నారు. ఇప్పటికే ఎంవీవీకి ఈ విషయం అర్థమయ్యే అలా వ్యవహరిస్తున్నారనే వారు కూడా లేకపోలేదు. విశాఖ పార్లమెంటు స్థానంలో గత ఎన్నికల్లో లక్కీగా ఎంవీవీ వైసీపీ నుంచి గెలుపొందారు. ట్రయాంగల్ ఫైట్ లో స్వల్ప ఓట్ల తేడాతోనే ఆయన బయటపడగలిగారు. కానీ ఈసారి అలా కాదు. తెలుగుదేశం పార్టీ, జనసేన అలయన్స్ ఉంటే విశాఖలో వైసీపీ నెగ్గుకురావడం కష్టమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. అందునా ఎంవీవీ సత్యనారాయణ అయితే బలహీనమైన అభ్యర్థి అవుతాడని జగన్ సయితం భావిస్తున్నారు. దీనికి వివాదాలు కూడా తోడయ్యాయి. దీంతో విశాఖ ఎంపీ అభ్యర్థిని మార్చాలన్న నిర్ణయానికి జగన్ వచ్చినట్లే చెబుతున్నారు. నిజానికి గత ఎన్నికల్లో కమ్మ సామాజికవర్గం నుంచి విశాఖ, విజయవాడ పార్లమెంటు స్థానాల్లో మాత్రమే వైసీపీ అభ్యర్థులగా బరిలోకి దింపింది. గత ఎన్నికల్లో విజయవాడ పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయిన పొట్లూరి వరప్రసాదరావుకు ఈసారి టిక్కెట్ ఇవ్వడమూ కష్టమే. అదే సమయంలో ఎంవీవీ సత్యనారాయణను కూడా పక్కన పెడతారంటున్నారు. వైసీపీ ఎంపీలలో ఒకే ఒక కమ్మ సామాజిక వర్గానికి చెందిన ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ. ఆయనకు టిక్కెట్ ఇవ్వకపోతే ఆ సామాజికవర్గాన్ని నిర్లక్ష్యం చేసినట్లే అవుతుంది. కానీ విజయవాడలో ఆ సామాజిక వర్గానికి చెందిన వారికి టిక్కెట్ ఇచ్చి విశాఖలో మాత్రం బలహీన వర్గాలకు ఇవ్వాలన్న ప్రతిపాదన కూడా వైసీపీ అధినేత వద్ద ఉందంటున్నారు. ఎంవీవీ సత్యనారాయణకు మాత్రం ఈసారి టిక్కెట్ కష్టమేనన్నది పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. మరి చివరి నిమిషంలో ఏం జరుగుతుందనేది చూడాలి.

# సీట్ల అమ్మకమే లక్ష్యంగా ఐటీ రైడ్స్

**హైదరాబాద్ :**

తెలంగాణలోని పది ప్రైవేటు మెడికల్ కాలేజీలు నలభై ఐదు సీట్లు బ్లాక్ చేసి ఒక్కో సీటును కోట్లకు అమ్ముకున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి. మెడికల్ కాలేజీలపై ఇలాంటి ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. అయితే ఈడీ ఇప్పుడు సోదాలు ప్రారంభించడంతో మరోసారి చర్చనీయాంశం అవుతోంది. తెలంగాణలో మొత్తం పది మెడికల్ కాలేజీల్లో ఈడీ అధికారులు ఒకే సారి సోదాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ తో పాటు 15 ప్రాంతాల్లో 11 బృందాలుగా విడిపోయి ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. కామినేని , ఎస్వీఎస్ , ప్రతిమ , మమతా మెడికల్ కాలేజీల్లోనూ సోదాలు చేస్తున్నారు. మొత్తం పది మెడికల్ కాలేజీల యాజమాన్యాల ఇళ్లలోనూ సోదాలు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. ఎస్వీఎస్ మెడికల్ కాలేజీ, మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీ, ప్రతిమా కార్పొరేట్ కార్యాలయాల్లో జరుగుతున్నాయి ప్రతిమా గ్రూప్‌కి చెందిన ఆర్థిక లావాదేవీలను కూడా బయటకు తీస్తున్నారు. హైదరాబాద్ నగరంతో పాటు మహబూబ్‌నగర్ ,నల్లగొండ , రంగారెడ్డి ,మేడ్చల్ జిల్లాల్లో ఈడీ రైడ్స్ జరుగుతున్నాయి. ముంబైలో ఃఓఅ కేంద్రంగా జరిగిన అక్రమాలపై దేశవ్యాప్తంగా ఈడి సోదాలు నిర్వహిస్తోంది. కోవిడ్ సమయంలో హైదరాబాద్ హాస్పిటల్స్ నుండి ముంబై ఃఓఅ కు మెడికల్ కిట్స్ సప్లై అయిన క్రమంలో జరిగిన అక్రమాలు ఈ సోదాలకు కారణంగా తెలుస్తోంది. భారీగా నిధులు మళ్లింపు జరిగినట్టు ఈడి అభియోగంతో ఈ దాడులు జరుగుతున్నాయి. మెడికల్ కాలేజీల్లో భారీగ అవకతవకలు జరిగాయని మరి ముఖ్యంగా ఫీజుల వసూళ్ల విషయంలో అక్రమాలు జరిగాయని తెలుస్తోంది. హైదరాబాద్ మెడికల్ కాలేజీలకు సంబంధించిన సంస్థలు రూ.12వేల కోట్ల స్కామ్ లో ఇరుక్కున్నట్లుగా తెలుస్తోంది. కొన్నాళ్ల కిందట ఐటీ అధికారులు తెలంగాణ మంత్రి మల్లారెడ్డికి చెందిన ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీల్లో సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో మెడికల్ సీట్ల కోసం అనధికారికంగా పెద్ద ఎత్తున నగదు తీసుకున్నారని.. వాటిపై దర్యాప్తు చేయాలని ఈడీకి ఐటీ అధికారులు లేఖ రాశారు. కానీ ఇప్పటి వరకూ ఈడీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఐటీ అధికారులు రాసిన లేఖల ఆధారంగా ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారా లేకపోతే.. ముంపై బీఎంసీ స్కామ్ ఆధారాంగా అన్నది తెలియాల్సి ఉంది. మెడికల్ కాలేజీలకు సంబంధించిన వ్యవహారం కావడంతో.. సుదీర్ఘంగా సోదాలు ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ బాధితునికి అప్పగింత

**కమాన్ పూర్**



పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితునికి కమాన్ పూర్ ఎస్ ఐ షేక్ మస్తాన్ అప్పగించారు. కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కమాన్ పూర్ గ్రామానికి చెందిన చెందిన రకీబ్ మహమ్మద్ అనునతని యొక్క ఫోన్ ఎక్కడో పడిపోవడంతో కమాన్ పూర్ పోలీసు వారికి కంప్లైంట్ చేయగా పోలీసు వారు సిఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి బుధవారం కమాన్ పూర్ ఎస్సై షేక్ మస్తాన్ బాధితునికి ఫోన్ ని అందజేయనైనది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... ఎవరైనా వారి యొక్క సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నా,దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఐ ఈ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశం ని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని సూచించనైనది. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్,అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు గాని దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి, అంతేగాని అటువంటి వస్తువులను తమ దగ్గర ఉంచుకోవడం నేరం అని సందర్భంగా తెలిపినారు.

# తెలంగాణలో కర్ణాటక వ్యూహం పార్టీకి కలిసొచ్చేనా ?

**హైదరాబాద్ :**

ఈ ఏడాది చివర్లో తెంలంగాణలో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరగనున్నాయి. అంతకంటే ముందే ఎన్నికలు వస్తాయని కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు స్పీడ్ పెంచాయి. దూకుడుగా వ్యవహరిస్తూ.. ఇతర పార్టీలకు చెందిన నేతలకు గాలం వేస్తున్నాయి. గెలుపు గుర్రాలు, ఎన్నికల్లో ప్రభావం చూపే సత్తా ఉన్న నేతలను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ముందుంది. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి, ఎమ్మెల్సీ కూచకల్ల దామోదర్ రెడ్డి మరికొందరు మాజీ ఎమ్మెల్యేలు, నేతలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమవుతున్నారు.. కేసీఆర్ పాలనను అంతమె?ందించేందుకు తమతో కలిసి రావాలని వారిని కోరారు. అందుకు ఇద్దరు నేతలు సానుకూలంగా స్పందించారు. జులై 2న వారివురు నేతలు పార్టీలో చేరేందుకు ముహుర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. అయితే కర్ణాటక కాంగ్రెస్ స్ట్రాటజీని తెలంగాణలోనూ అప్లై చేసి సక్సెస్ కావాలని టీ కాంగ్రెస్ భావిస్తోంది. ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బంఫర్ విక్టరీ సొంతం చేసుకుంది. కేపీసీసీ అధ్యక్షుడు డీకే శివ కుమార్, సీనియర్ నేత సిద్ధరామయ్య ఇద్దరూ కలిసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కష్టపడ్డారు. ఎన్నికలకు ముందు సీఎం కుర్చీ కోసం డీకే, సిద్ధూ మధ్య పోటీ ఉన్నా.. అవేవీ బయటపకుండా నేతలు కలిసి పని చేశారు. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా అందర్నీ కలుపుకుపోయారు. తమ పార్టీలో గ్రూపులు ఉండవని తామంతా ఒకటేనని మెసేజ్‌ను పార్టీ కార్యకర్తల్లోకి, ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారు. ఆ స్ట్రాటజీతోనే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది.అదే ఫార్ములాను తెలంగాణలోనూ అప్లై చేయాలని టీ కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలుస్తుంది. సాధారణంగానే తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ తగదాలు ఎక్కువ. నిత్యం నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటారు. ఇది పార్టీకి నష్టమని భావించిన అదిష్ఠానం అందర్నీ కలుపుకుపోయేలా టీసీసీసీకి కీలక సూచనలు చేసినట్లు తెలిసింది. అందులో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఇవాళ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఉప్పు, నిప్పులా ఉండే టీపీసీసీ రేవంత్ రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కలిసిపోయారు. స్వయంగా కోమటిరెడ్డి ఇంటికి వెళ్లిన రేవంత్.. చేరికల విషయమై ఆయనతో చర్చించారు. అట్నుంచి ఇద్దరు నేతలు కలిసి జూపల్లి, పొంగులేటి నివాసాలకు చేరుకున్నారు. రేవంత్ నల్గొండ జిల్లాలో చేరికలపై కోమటిరెడ్డి, జానా రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి సలహాలు తీసుకుంటామన్నారు. వారికి తెలియకుండా ఏ ఒక్కరిని పార్టీలోకి తీసుకోమని చెప్పారు. అలాగే ఖమ్మం జిల్లాలో సీనియర్ నేతలు భట్టి విక్రమార్క, రేణుకా చౌదరి వంటి నేతలుతో సంప్రదింపులు జరిపాకే చేరికలపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. సీనియర్ల సలహాలు, సూచనలతో కాంగ్రెస్ పార్టీని పటిష్ఠం చేస్తామని రేవంత్ అన్నారు. కోమటిరెడ్డి తనకు ఆత్మీయ సహోదరుడని.., రాహుల్ గాంధీని ప్రధాని చేసేంత వరకు తాము కలిసి కట్టుగా పని చేస్తామని చెప్పారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 15 స్థానాలు గెలిచి కాంగ్రెస్ పార్టీకి బహుమానంగా ఇస్తామని రేవంత్ ధీమా వ్యక్తం చేశారుతెలంగాణ కాంగ్రెస్‌లో ఇవాళ చోటు చేసుకున్న ఈ పరిణామాల పట్ల టీ కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ వచ్చింది. ఇలా సీనియర్లు, జూనియర్లను కలుపుకొనిపోతే కాంగ్రెస్ పార్టీకి తిరుగుండదని రాజకీయ విశ్లేషకులు కూడా చెబుతున్నారు. కర్ణాటక కాంగ్రెస్ పార్టీ మాదిరిగా విభేదాలు, ఆధిపత్యధోరణిని పక్కన పెట్టి కలిసికట్టుగా పనిచేస్తే తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి కలిసొచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. మరి ఈ సఖ్యతా రాగం చివరి వరకు ఉంటుందా.. లేక షరా ముమూలే కదా అని అనేలా నేతలు వ్యవహరిస్తారా అనేది వేచి చూడాలి.

# మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు

**కమాన్ పూర్**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని జామా మజీదులో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలను చేశారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆలయాల్లో చర్చిల్లో మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు భాగంగా కమాన్ పూర్ మండల కేంద్రంలో ని మజీద్ లో న్యాయభ్ ఖాజీ సాబ్ మొహమ్మద్ వహాబ్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు అలాగే మజీద్ను పూర్తిస్థాయిలో అలంకరించారు. కెసిఆర్ ప్రభుత్వం మైనార్టీలకు పెద్దపీట వేస్తుందని దీనిలో భాగంగా రంజాన్ కు రంజాన్ తోఫా ఇవ్వడం జరుగుతుందని షాదీ ముబారక్ ద్వారా పెళ్లయిన పేద కుటుంబానికి షాదీ ముబారక్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంతియాజ్ రఫీ అహ్మద్ ఖాన్ షౌకత్ ఖాన్ అబ్దుల్ జబ్బర్ నూరి మౌలానా మొహమ్మద్ డాక్టర్ సాజిద్ నజీబ్ నిజాం వాహిబ్ షాబాజ్ గౌస్ అమన్ తో పాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# జోగి రమేష్ , వసంత కృష్ణ ప్రసాద్ మధ్య ఫ్లెక్సీల చిచ్చు

**విజయవాడ:**

అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల మధ్య విభేదాలు సర్దిచెప్పే కొద్దీ పెరుగుతున్నాయి. మైలవరం నియోజకవర్గంలో ఇద్దరు కీలక నేతల మధ్య విభేదాలు బహిర్గతం కావటంతో, అనుచరులు సైతం బాహా బాహీకి దిగుతున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతల మధ్య వివాదం పై క్యాడర్ లో సైతం ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇప్పటికే మంత్రి జోగి రమేష్ , మైలవరం శాసన సభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్ మధ్య వివాదం బహిరంగంగా తెర మీదకు వచ్చింది. తాజాగా ఇద్దరు నేతలకు చెందిన వారు రెండు వర్గాలు విడిపోయి, నియోజకవర్గంలో గొడవలకు దిగుతున్నారు. వసంత వర్సెస్ జోగి గా మారి రాజకీయం పై పార్టీలో భారీ ఎత్తున చర్చ జరుగుతోంది. మంత్రి జోగి రమేష్ అనుచరుడు ధీరజ్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసి ఫ్లెక్స్ బ్యానర్లు వ్యవహారం పై ఇరువురు నేతలకు చెందిన అనుచరులు గొడవపడ్డారు. ధీరజ్ పేరుతో ఏర్పాటు అయిన ఫ్లెక్స్ బ్యానర్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. అయితే ఇదంతా మైలవరం శాసన సభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్ వర్గానికి చెందిన వారే చేశారనే అనుమానం మంత్రి జోగి రమేష్ అనుచరుల్లో వ్యక్తం అవుతోంది. వసంత వర్గానికి చెందని యువకులే ఫ్లెక్స్ బ్యానర్లను చించారని ఆరోపిస్తున్నారు. అయితే ఫ్లెక్స్ బ్యానర్ లో మైలవరం నియోజకవర్గ శాసన సభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్ ఫోటో బ్యానర్ లో లేదని , ఆ కారణం చేతనే వసంత



అనుచరులు బ్యానర్లను చించేశారని అంటున్నారు. బ్యానర్ లో కేవలం మంత్రి జోగి రమేష్ కు చెందిన ఫోటో మాత్రమే ఉండటం పట్ల వసంత వర్గం గుర్రుగా ఉందని పార్టి వర్గాలు చెబుతున్నాయి. విజయవాడ శివారు మైలవరం నియోజకవర్గం పరిధిలోని ఇబ్రహీంపట్నం రింగ్ రోడ్డు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అనుచరుడు ధీరజ్ జన్మదిన సందర్భంగా బ్యానర్లు ఏర్పాటు చేశారు. అయితే బ్యానర్ లో స్థానిక శాసన సభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్ ఫోటో లేకపోవడం తో ఎమ్మెల్యే అనుచరులు రింగ్ సెంటర్లో ధీరజ్ సాయి ఏర్పాటు చేసిన బ్యానర్లు ను చింపివేశారని అంటున్నారు.ఉమ్మడి కృష్ణాజిల్లాలో మంత్రి జోగి రమేష్, మైలవరం శాసన సభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్ మధ్య వివాదం పై పార్టీ నేతలకు ఎప్పటి కప్పుడు సమాచారం అందుతోంది. గతంలోనే ఈ ఇద్దరు నేతల మధ్య విభేదాల పై ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్వయంగా పంచాయితీ చేశారు. వసంత నియోజకవర్గంలో మంత్రి జోగి రమేష్ ను ఎంకరేజ్ చేసే పరిస్థితి ఉండదని జగన్ స్పష్టంగా తెలియ చేశారు. దీంతో ఈ ఇద్దరు నేతల మధ్య వివాదం కు ఫుల్ స్టాప్ పడుతుందని అంతా భావించారు. అయితే అంతలోనే మరో సారి వివాదాలు తెర మీదకు వచ్చాయి. దీంతో ప్రభుత్వ సలహాదారు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి ఈ ఇద్దరు నేతలకు సంబంధించిన వివాదాన్ని పరిష్కరించే బాధ్యతలను జగన్ స్వయంగా అప్పగించారని అంటున్నారు.

# కాంగ్రెస్ నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం

## టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

**హైదరాబాద్**

కాంగ్రెస్ నాయకుల అరెస్టులు అప్రజాస్వామికమని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరితో కేసీఆర్ పార్టీ ప్రచారం చేసుకుంటూ ప్రజాధనాన్ని దుర్వినియాగం చేస్తూన్న విషయం వాస్తవం కాదా. ఇది ఖచ్చితంగా దశాబ్ది దగా నే నని అన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చాక.ఒక హామీ అయిన పూర్తిగా అమలు చేసారా. కేసీఆర్ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేసిన హామీలనే మేము ప్రశ్నిస్తున్నాం. ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలపై పోరాడే హక్కు ఉంది. ముందస్తు అరెస్టులు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంటనే విడుదల చేయాలి. కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి ఉద్యమాన్ని ఆపలేరు. మేము అధికారంలోకి వచ్చాక ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామని అన్నారు.

# కాంగ్రెస్ నేతల అందోళన..అరెస్టు

**రంగారెడ్డి**



ఎల్బీనగర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో దశాబ్ది దగా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నేతలు భారీగా పాల్గొన్నారు. పోలీసులు ప్రదర్శనను అడ్డుకున్నారు. అందోళనకారులు కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని అడ్డుకున్నారు. మల్రెడ్డి రాంరెడ్డి తో సహా పలువురు నేతలను అరెస్టు చేసి పోలీసు స్టేషన్ కు తరలించారు.

# బాలల హక్కుల పరిరక్షణ యోధుడు వై లక్ష్మణరావు కి డాక్టరేట్ అవార్డు

**నాగర్ కర్నూల్**

బాలల హక్కుల పరిరక్షణ యోధుడు వై లక్ష్మణరావు కి డాక్టరేట్ అవార్డు అందుకున్నారు ఇంటర్నేషనల్ ఆనరోరి డాక్టరేట్ అవార్డు మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏ బి ఎం.కె వరప్రసాద్ వైశ్యాన్సులర్ ఆఫ్ డబ్ల్యూహెచ్ యు అమెరికా డాక్టర్ రామకృష్ణ షా అమెరికా డాక్టర్ రఘు డాక్టర్ చక్రవర్తి ల చేతులమీదుగా బహుకరించినారు. యన్మన్ బెట్ల గ్రామము కొల్లాపూర్ మండలం మహబూబ్ నగర్ జిల్లా లో జన్మించారు విద్యార్థి ఉద్యమాలలో క్రియాశీలక భూమిక పోషించి పాలమూరు జిల్లా అనగానే వలస కార్మికుల జిల్లాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేరుగాంచినది. కొల్లాపూర్ ప్రాంతము సామాజికంగా భౌగోళికంగా ఎంతో వెనుకబడిన ప్రాంతం ఆదివాసులైన చెంచు తెగలు అనేక పెంటలు ఉన్నాయి వారినిచూసి చెల్లించి పోయిన లక్ష్మణ్ రావు ఈ ప్రాంత అభివృద్ధి పైన మరియు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పైన ప్రజా చైతన్య కార్యక్రమాలు వ్యవసాయ కార్మిక చైతన్య కార్యక్రమాలు చేయాలని తలంపుతో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని మామిడిపూడి వెంకట రంగయ్య ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థలో చేరి బాల కార్మికుల పైన బాలల హక్కుల పైన పనిచేస్తూ ఎంతోమంది బాలలకు వెట్టిచాకిరి నుండి విముక్తి కల్పించారు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయుటకు ఏప్రిల్ 1992 సంవత్సరములో సామాజిక అవగాహన కలిగిన కొంతమంది మిత్రుల ద్వారా శ్రామిక వికాస కేంద్రం స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ద్వారా కొన్ని వేల మంది బాల కార్మికులను బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించి వారు ఉన్నత చదువులు చదువుకునే విధంగా ప్రోత్సహిస్తూ ఎన్నోవేల మందికి దిక్సూచి అయినారు. మహబూబ్ నగర్ జిల్లాలో గాని రాష్ట్రంలో గాని బాలల హక్కులు అనగానే వై లక్ష్మణరావు గుర్తుకొస్తారు అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బాలల హక్కుల పరిరక్షణ కొరకు చైల్డ్ రైట్ అండ్ యు క్రై బెంగళూరు స్వచ్ఛంద సంస్థ ద్వారా ఏర్పాటు అయిన బాలల హక్కుల ప్రజా ధ్వని అనే రాష్ట్రస్థాయి నెట్ వర్క్ కి వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగుతూ సుమారు 800 స్వచ్ఛంద సంస్థల ద్వారా బాలల కుల పరిరక్షణ కొరకై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి ఎందరి ద్వారానో పేరు మన్ననలు పొందినారు. ఈ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ వెనుకబడిన ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తూ యువతను అన్ని రంగాలలో ముందు ఉండేటట్లు చైతన్యం చేశారు అదే క్రమంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బాలల హక్కుల ప్రజా ధ్వని సంస్థకు గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతూ బాలల సంక్షేమ కమిటీ నాగర్ కర్నూలు జిల్లా చైర్ పర్సన్ గా కొనసాగుతున్నారు. అవార్డు అందించిన యూనివర్సిటీ కి డాక్టర్ వై లక్ష్మణరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

# బీజేపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను, పరిపాలనను ప్రతి ఇంటికి తెలియజేస్తాం

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**మంథని**



బీజేపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను, పరిపాలనను ప్రతి ఇంటికి తెలియజేస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ సూపరిపాలన విజయవంతగా 9 సంవత్సరలు పూర్తి చేసుకున్న సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ లో భాగంగా గురువారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ముత్యాలమ్మ వాడ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఇంటి ఇంటికి బీజేపీకార్యక్రమం పాల్గొని గడప గడపకు తిరుగుతూ, బీజేపీ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా మన ప్రధాని మన దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నరన్నారు, కాంగ్రెస్ పాలనలో చేయలేని సంక్షేమలను మోడీ పాలన చేసి చూపిస్తుందన్నారు, నేడు ప్రపంచ దేశాలకు భారత దేశం ఒక మార్గదర్శిగా మోదీ అభివృద్ధి చేశారని, కరోన తో ప్రపంచం మొత్తం అల్లాడి పోతున్న తరుణం లో ఉచితంగా టీకాలు ఇచ్చి కోట్లాది ప్రజలకు ప్రాణధాత గా నిలిచాడన్నారు. ఉచిత రేషన్ తో పెద ప్రజల కడుపునింపుతున్నాదాని,బీజేపీ అధికారం లో ఉన్న రాష్ట్రలు ఎంతగానో అభివృద్ధి చెందతున్నాయన్నారు. కెసిఆర్ పాలనలో ధనిక రాష్ట్రన్ని అప్పుల రాష్ట్రంగా మార్చాడన్నారు, రానున్న రోజుల్లో తెలంగాణ లో కూడా బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వస్తుందని, కేంద్రంలో మళ్ళీ బీజేపీ దే అధికారం అన్నారు.. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వినర్ నాంపల్లి రమేష్, పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్,బోగోజు శ్రీనివాస్, ఎడ్ల సదశివ్, పట్టణ ఉప అధ్యక్షులు దాసరి శ్రవణ్, ఎస్ స్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు కాసర్ల సూర్య,బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బుర్ర రాజు, పట్టణ కార్యదర్శి ఆకుల అరుణ్, సోషల్ మీడియా కో కన్వినర్ తడూరి రవి, యువ నాయకులు ఎడ్ల సాగర్, విరుగుర్రాల శేఖర్, లక్ష్మణ్, శివ, వేణు, రాజకుమార్, ప్రశాంత్, శేఖర్, నరేష్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరడమంటే బీఆర్ఎస్ కు సహకరించినట్లే

**బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పైనే**

**కేసీఆర్ నమ్మకం ఎక్కువ**

**ప్రచారం కోసం వెయ్యి కోట్ల ప్రజా**

**ధనాన్ని ఖర్చు చేస్తారా?**

**బండి సంజయ్**

**కరీంనగర్**



కాంగ్రెస్ లో చేరడమంటే బీఆర్ఎస్ కు సహకరించినట్లేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు బీఆర్ఎస్ నాయకల కంటే కాంగ్రెస్ పైనే ఎక్కువ నమ్మకం ఉందన్నారు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీని నడిపిస్తోందే కేసీఆర్ అని, 30 స్థానాల్లో ఆ పార్టీకి డబ్బులు పంపిణీ చేశారని అన్నారు. కాంగ్రెస్ నుండి ఎవరు గెలిచినా మళ్లీ వెళ్లేది బీఆర్ఎస్ లోకేనని చెప్పారు. కేసీఆర్ ను ఓడించాలి... ప్రజలను ఆదుకోవాలనే లక్ష్యంతో పనిచేస్తున్న నాయకులంతా ఈ విషయంపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. లిక్కర్ నిందితులు తప్పించుకునే వీల్లేకుండా పకడ్బందీగా ఆధారాలు సేకరించే పనిలో సీబీఐ, ఈడీ నిమగ్నమై ఉందన్నారు. 9 ఏళ్లుగా ప్రజలను పట్టించుకోని కేసీఆర్ ప్రచారం కోసం వెయ్యి కోట్ల ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఏనాడూ అమరవీరుల కుటుంబాల ముఖం చూడని కేసీఆర్.. ఇయాళ పిలిచి సన్మానం చేయడం.. శంకరమ్మకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం వెనుక పెద్ద జిమ్మిక్కు అని అన్నారు.

"మహా జనసంపర్క్ అభియాన్"లో భాగంగా బండి సంజయ్ గురువారం కరీంనగర్ లోని చైతన్యపురి, జ్యోతినగర్ కాలనీల్లో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి పేరుపేరునా పలకరిస్తూ నరేంద్రమోదీ గారి ప్రభుత్వం గత 9 ఏళ్లలో సాధించిన విజయాలు, చేపట్టిన అభివృద్ధి, పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. స్టిక్కర్లను స్వయంగా అంటించారు.

# గోల్కొండలో మొదలైన బోనాల వేడుక..

**హైదరాబాద్:**

గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయంలో ఆషాడమాసం బోనాలు గురువారం ప్రారంభమయ్యాయి. బోనాలలో పోతురాజులు, భాజా భజంత్రీలు, శివసత్తుల పూనకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బోనాల తొలి రోజున తెలంగాణ ప్రభుత్వం తరపున మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు గోల్కొండ జగదాంబిక అమ్మవారి ఆలయంలో ఆషాడమాసం బోనాలు గురువారం ప్రారంభమయ్యాయి. బోనాలలో పోతురాజులు, భాజా భజంత్రీలు, శివసత్తుల పూనకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బోనాల తొలి రోజున తెలంగాణ ప్రభుత్వం తరపున మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఊరేగింపును ప్రారంభించారు. లంగర్ హౌస్ నుంచి రథం, తొట్టెల ఊరేగింపు ప్రారంభమై గోల్కొండ కోటలోని జగదాంబ ఆలయం వరకు కొనసాగింది. ఉత్సవ విగ్రహాలకు ఆలయ కమిటీ సభ్యులు, ప్రధానార్చకుల ఇంట్లో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ పండుగల్లో ఒకటైన బోనాల పండుగను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు. బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. 2014 నుంచి 2022 వరకు బోనాల నిర్వణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.78.15 కోట్లు కేటాయించిందని తెలిపారు. ఈ నిధులను ప్రతీ సంవత్సరం 3,033 ఆలయాలకు పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. బోనాల పండుగకు ముందు తొలకరి పలకరింపు శుభసూచకంగా భావిస్తున్నామన్నారు. అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అకాంక్షించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు బోనాల వేడుకను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల కోసం ప్రభుత్వం రూ.15కోట్లను కేటాయించిందన్నారు. దేవాయదాశాఖ పరిధిలోని ఆలయాలతో పాటు పరిధిలోని లేని ఆలయాలకు సైతం ఆర్థిక సాయం చేస్తున్నట్లు చెప్పారు.

# పీజీ మెడికల్ సీట్లు అక్రమాలపై దాడులు


**రెండవ రోజు ఈడీ సోదాలు..**

**హైదరాబాద్ :**

రాష్ట్ర వ్యాప్తంగా 20 ప్రాంతాల్లో ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. మెడికల్ కళాశాలలపై ఈడీ సోదాలు ఇంకా జరుగుతున్నాయి. పీజీ మెడికల్ సీట్లు అక్రమంగా బ్లాక్ చేశారన్న అభియోగంపై ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. కాళోజీ యూనివర్సిటీ ఫిర్యాదు మేరకు గతేడాది ఏప్రిల్‌లో వరంగల్‌లో కేసు నమోదు అయ్యింది. వరంగల్ పోలీసుల కేసు ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ దర్యాప్తు చేస్తోంది. రాష్ట్రంలో పది ప్రైవేట్ మెడికల్ కాలేజీలు 45 సీట్లు బ్లాక్ చేసి తర్వాత అమ్ముకున్నారని అభియోగాలు నమోదు అయ్యాయి. ఈ క్రమంలో రాష్ట్రంలోని తొమ్మిది ప్రైవేట్ మెడికల్ కాలేజీలు, కార్యాలయాల్లో ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. 20 ప్రత్యేక బృందాలతో సోదాలు నిర్వహిస్తున్నారు. మేడ్చల్, మహబూబ్ నగర్, కరీంనగర్, నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డిలలో ఈడీ సోదాలు చేపట్టింది. ఓవైసీ హాస్పటల్‌లో సోదాలు జరుగుతున్నాయి. అలాగే పలు మెడికల్ కాలేజీలలో సోదాలు ముగియగా.. మరికొన్ని చోట్ల రెండవ రోజు ఈడీ దాడులు కొనసాగుతున్నాయి. ఈరోజు సాయంత్రం వరకు ఈడీ సోదాలు జరగనున్నాయి. నిన్న (బుధవారం) ఉదయం నుంచి హైదరాబాద్‌తోపాటు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. కర్మాన, చౌటుప్పల్, జడ్చర్ల, చేవెళ్ల, పీవీ ఎక్స్‌ప్రెస్‌వే, గచ్చిబౌలి ఓఆర్ఆర్, సమీర్ పేట్‌కు ఈడీ బృందాలు వెళ్లాయి. హైదరాబాద్‌తో పాటు నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మేడ్చల్ జిల్లాల్లో పలుచోట్ల ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ఎస్వీఎస్ మెడికల్ కాలేజీ రీసెర్చ్ సెంటర్లలో ఈడీ సోదాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో ఎస్‌వీఎస్ మెడికల్ కాలేజీ బ్రాంచ్‌లు ఉన్నాయి. ఈ శాఖలతో పాటు మరికొన్ని మెడికల్ కాలేజీల్లో ఈడీ దాడులు నిర్వహిస్తోంది. దాదాపు 6 జిల్లాల్లో ఈడీ తనిఖీలు కొనసాగుతున్నాయి. కాలేజీల ఆర్థిక వ్యవహారాలపై ఈడీ ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. పలు కీలక పత్రాలను పరిశీలించారు.

# శ్రీవాణి ట్రస్టు నిధుల దుర్వినియోగం లేదు

**తిరుమల:**



శ్రీవాణి ట్రస్టు విరాళాలు దుర్వినియోగం కాలేదని, హిందూ దేవాలయాల నిర్మించేందుకు నిధులను వినియోగిస్తున్నట్లు టిటిడి ఈవో ఏవి.ధర్మారెడ్డి స్పష్టం చేశారు.. గురువారం ఉదయం తిరుమలలోని అన్నమయ్య భవన్ లో విశ్వ హిందూ పరిషత్ సభ్యులతో కలిసి టిటిడి ఈవో మీడియా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా శ్రీవాణి ట్రస్టు విరాళాలపై వస్తున్న ఆరోపణలపై స్పందించారు. తిరుమలో విశ్వహిందూ పరిషత్ ట్రస్ట్ సభ్యులు శ్రీవాణి ట్రస్ట్ సంబంధించిన విషయాలను స్వయంగా పరిశీలించినట్లు చెప్పారు.. ఇప్పటి వరకు 6 లక్షల మంది భక్తులు శ్రీవాణి ట్రస్టు ద్వారా దర్శించుకోగా.. 8 లక్షల 24 వేల మంది భక్తులు శ్రీవాణి ట్రస్ట్ కు విరాళం అందించినట్లు తెలిపారు. రూ. 860 కోట్లు శ్రీవాణి ట్రస్ట్ విరాళం అందాయని, పది వేల విరాళం ఇచ్చి, రూ. 500 టికెట్ కోసం చెల్లిస్తారని తెలిపారు. రూ. 500 టికెట్ ఉంటే మూడు వందలకు రశీదు ఇస్తే భక్తులు ఎవ్వరు ఊరుకోరని, ఇలాంటి ఆరోపణలు చేస్తే భగవంతునిపై నమ్మకం సన్నగిల్లుతుందన్నారు.. టిటిడి పై ఏదైనా సమాచారం కావాలంటే అధికారులు అందుబాటులో ఉంటారని ఏదైనా సమాచారం తెలుసుకోవచ్చన్నారు.. 214 మంది దళారీలను అరెస్టు చేశామని, ట్రస్ట్ ద్వారా దళారీ వ్యవస్థ పూర్తిగా తగ్గిందన్నారు.. గత ప్రభుత్వం హయాంలో 2018 లో శ్రీవాణి ట్రస్ట్ ప్రారంభించారని టిటిడి ఈవో ఏవి.ధర్మారెడ్డి అన్నారు. కానీ అప్పట్లో దళారులు ఉండటం వల్ల విరాళాలు రాలేదని.. ఇప్పుడు దళారుల్ని తగ్గించడం వల్ల విరాళాలు వచ్చాయని ధర్మారెడ్డి చెప్పారు. శ్రీవాణి ట్రస్ట్ పై టిటిడి ఈవో నుండి పూర్తి సమాచారం సేకరించాంమని విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు రాఘవులు అన్నారు. టిటిడి టార్గెట్ చేస్తు రాజకీయ ఆరోపణలు చేస్తున్నారని, తాను కూడా నిజమే అనుకున్నానని దీపక్ రెడ్డి అనే మరో విహెచ్‌పీ సభ్యుడు ?న్నారు. రూ. 800 కోట్లు శ్రీవాణి ట్రస్ట్ ద్వారా వచ్చిందని టిటిడి సమాచారం అందించిందన్నారు.. శ్రీవాణిపై వచ్చిన విరాళాలు ఆలయ నిర్మాణానికి ఎలా వాడుతున్నారు, ఇప్పటి వరకు ఎన్ని ఆలయాలు నిర్మించారు అన్ని సమాచారం టిటిడి ఇచ్చిందన్నారు.. శ్రీవాణి ట్రస్ట్ పై ఆరోపణలు వద్దు, పూర్తి సమాచారం తీసుకుని మాట్లాడాలని రాజకీయ నేతలకు హితవు పలికారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా చాలా మంచి పరిణామాలు జరిగాయని, స్వామి వారిని దర్శించుకోవాలి అనుకునే వారు సిఫార్సు లేకుండా శ్రీవాణి ట్రస్ట్ ద్వారా టికెట్లు పొంది దర్శనం చేసుకొంటున్నారని లలిత పీఠాధిపతి అన్నారు. వాణి ట్రస్ట్ విరాళం 10 వేలు ఎక్కడికో వెళ్తుంది, రూ. 500 టిటిడి వస్తుందని అపోహలు ఉన్నాయని..శ్రీవాణి ట్రస్ట్ సంబంధించిన డబ్బులు ఎక్కడికి పోలేదని, టిటిడికే చేరుతుందని బ్రహ్మంగారి మఠం పీఠాధిపతి చెప్పారు. వచ్చే డబ్బులన్ని ఆలయాల నిర్మాణానికే వాడుతున్నారన్నారు.. రాజకీయంగా మాట్లాడేవారు పూర్తి సమాచారం తెలుసుకొని మాట్లాడాలన్నారు. హనుమధ్ ఫీఠం పీఠాధిపతి దుర్గాప్రసాద్ స్వామి కూడా మీడియాతో మాట్లాడారు. ఎన్నో సంవత్సరాల నుండి ప్రజల్లో అనేక అపోహలు ఉన్నాయని, రాజకీయ నాయకుల ఉన్నది లేనిది అన్ని ఆరోపణలు చేస్తున్నారని, రాజకీయ ఆరోపణలు చెప్పే వారికి ఇక్కడ జరుగుతున్న వాటికి పొలిక లేదని, టిటిడి వద్ద పూర్తి సమాచారం సేకరించాంమన్నారు. మారుమూల ప్రాంతాలలో ఆలయాలు నిర్మాణాలను టిటిడి చేస్తుందని, తెలిసి తెలియక టిటిడిపై చేసే ఆరోపణలు భక్తులు నమ్మవద్దని, తిరుమలలో దళారి వ్యవస్థ కూడా నేడు తగ్గుముఖం పట్టిందని, రాజకీయ నాయకులు టిటిడి పై అసత్య ప్రచారాలు చేయవద్దని, స్వామిజీలు అందరం టిటిడిపై వచ్చే ఆరోపణలను వ్యతిరేకిస్తాంమని ఆయన తెలిపారు..


# పైళ్ల శేఖర్ రెడ్డిని విచారించిన ఐటీ

**హైదరాబాద్ :**

భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఇవాళ ఐటీ కార్యాలయానికి వెళ్లారు. ఇవాళ ఆయనకు విచారణ హాజరు కావాలన్న నేపథ్యంలో ఐటీ కార్యాలయానికి ఎమ్మెల్యే వెళ్లారు. ఆయనను ఐటీ అధికారులు విచారించారు. కొద్ది సేపు విచారించిన అనంతరం పైల్ల శేఖర్ రెడ్డి కి పంచనామా పత్రాలు ఐటీ అధికారులు అందజేశారు. కొన్ని అనుమానాస్పద బ్యాంక్ లావాదేవీలపై పైళ్ల నుండి ఐటీ అధికారులు వివరణ తీసుకున్నట్లు సమచారం. దీంతో పైళ్ల శేఖర్ రెడ్డితో ఐటీ విచారణ ముగిసింది. ఇటీవల హైదరాబాద్‌లోని పైల శేఖర్ రెడ్డి నివాసాలు, కార్యాలయాల్లో ఐటీ అధికారులు మూడు రోజుల పాటు సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ సోదాల్లో భాగంగా ఐటీ అధికారులు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. సోదాలు పూర్తయిన తర్వాత విచారణకు హాజరుకావాలని పైల శేఖర్ రెడ్డికి ఐటీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో ఈరోజు పైళ్ల శేఖర్ రెడ్డి ఐటీ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. కాగా, ఇటీవల మెదక్ ఎంపీ కోట ప్రభాకర్ రెడ్డితో పాటు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డితోపాటు పైల శేఖర్ రెడ్డి నివాసాల్లో ఐటీ అధికారులు సోదాలు చేశారు. కోట ప్రభాకర్ రెడ్డి నివాసంలో ఐటీ అధికారులు ఒక్కరోజు సోదాలు నిర్వహించగా, ఎమ్మెల్యేలు పైల శేఖర్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి నివాసాలు, కార్యాలయాల్లో ఐటీ అధికారులు మూడు రోజుల పాటు సోదాలు చేశారు. ఈ సోదాలు కక్ష సాధింపు చర్యలేనని నేతలు ఆరోపిస్తున్నారు. తాజాగా శేఖర్ రెడ్డి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న భువనగిరి నియోజకవర్గంలో మీడియాతో మాట్లాడుతూ తన ఇమేజ్ ను డ్యామేజ్ చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మూడు రోజులుగా తన ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించగా ఎలాంటి అక్రమ ఆస్తులు కనిపించలేదని, అధికారులు ఒక్క డాక్యుమెంట్ కూడా తీసుకోలేదని స్పష్టం చేశారు.

## ప్రజాస్వామిక పోరాటాలకు తలమానికం తెలంగాణ సాధనోద్యమం- కేటీఆర్

**హైదరాబాద్ :**



తెలంగాణ సాధనోద్యమం ప్రపంచ ప్రజాఉద్యమాల చరిత్రలోనే సమున్నతమని, ప్రజాస్వామిక పోరాటాలకు తలమానికమని మంత్రి కేటీఆర్ అన్నారు. మన అమరుల ఆశయం కేవలం స్వపరిపాలన మాత్రమే కాదని, సుపరిపాలన ఫలాలను సమస్త ప్రజలకు అందించడమని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ అమరవీరులకు జోహార్.. జై తెలంగాణ, జై భారత్ అంటూ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. దశాబ్దాలుగా పట్టిపీడించిన సకల దరిద్రాలను శాశ్వతంగా దూరంచేసి.. తెలంగాణ సమాజాన్ని కష్టాల కడలి నుంచి గట్టెక్కించడమన్నారు. అమరుల ఆశయాలే స్ఫూర్తిగా, ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్షలే ఊపిరిగా, తెలంగాణ ఉద్యమ నినాదాలే మైలురాళ్లుగా, దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దే మహాయజ్ఞం మహోద్యమంగా సాగిందనడానికి తొమ్మిదేండ్ల ప్రగతి ప్రస్థానమే నిలువెత్తు నిదర్శనమని చెప్పారు. భారత స్వాతంత్ర్య పోరాటయోధుల కలలు 75 ఏళ్లు దాటినా నెరవేరలదని, కానీ తొమ్మిదేండ్ల స్వల్పకాలంలోనే తెలంగాణ అమరుల ఆకాంక్షలు నెరవేర్చి, వచ్చే వందేండ్లకు బలమైన పునాది వేసిన సంకల్పమే యావత్ దేశానికి.. తెలంగాణ నేర్పుతున్న పరిపాలనా పాఠమన్నారు. త్యాగధనులను ఎప్పుడూ మా గుండెల్లో పెట్టుకుంటామని, నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల సేవలో పునరంకితమవుతామని హైదరాబాద్ నడిబొడ్డున కొలువుదీరిన అమరుల స్మారకస్థూపం. . జ్వలించే దీపం సాక్షిగా ప్రతిజ్ఞచేస్తున్నామని వెల్లడించారు. లక్ష్యం కోల్పోయిన భారత దేశానికి దారిచూపే ఒక దీపస్తంభంగా తెలంగాణను నిలుపుతామని మాటిస్తున్నామన్నారు.

## అంబేద్కర్ చెరువు ఆధునీకరణతో మంథనికి కొత్త శోభ

**-ఆహ్లాద వాతావరణం కల్పించాలన్నదే మా ఆలోచన**

**-జిల్లా పరిషత్ ఛైర్మన్ పుట్ట మధూకర్**

**మంథని**



మురికికూపంలా మారిన అంబేద్కర్‌నగర్ చెరువు ఆధునీకరణతో మంథనికి కొత్త శోభ సంతరించుకుంటుందని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. గురువారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చెరువును ఆయన పరిశీలించి ఆధునీకరణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా అయిన వెంటనే అంబేద్కర్ చెరువును శుభ్రం చేయించామని తెలిపారు. ఈనాడు పూర్తి స్థాయిలో అంబేద్కర్‌చెరువును ఆధునీ కరించి చెరువు మధ్యలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మంథని పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నామని, పట్టణ నడిబొడ్డున ఉన్న రావులచెరువు, తమ్మి చెరువులు ఏ రకంగా ఆధునీకరించ బడుతున్నాయో అదే రీతిలో అంబేద్కర్‌చెరువును ఆధుకరించి అందరికి అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. బన్నె చెరువు నుంచి పైప్‌లైన్ ద్వారా అంబేద్కర్ చెరువులోకి నీటిని తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాపులో మంటలు..పరుగులెత్తిన మందుబాబులు

**సూర్యాపేట**

సూర్యాపేట జిల్లా పరిధిలోని గరిడేపల్లి శివారలో ఉన్న పంట పొలాలలో ఉన్న చెత్త చేదారానికి నిప్పు పెట్టడంతో.. గాలి దుమారానికి ఆ మరింత స్పీడ్ గా మంటలు అంటుకున్నాయి. దీంతో.. సమీపంలోని వైన్ షాప్ వరకు మంటలు అంటుకొని.. సిట్టింగ్ కోసం వేసిన గుడిసే కు సైతం ఆ మంటలు వ్యాపించి దగ్ధం అయ్యింది. ఒక్కసారిగా ఏం జరుగుతుందో అర్ధం గాక.. ఫుల్లుగా తాగిన మందుబాబులకు.. ఆ కిక్కు దిగేలా అక్కడి నుంచి పరారయ్యారు. ఈ క్రమంలో.. అక్కడ ఉన్న వంట గ్యాస్ సిలిండర్ పేలడంతో.. అక్కడున్న వంట సామాగ్రి అంతా పూర్తిగా కాలి బూడిద అయ్యింది. అంతేకాదు మద్యం దుకాణంలో నిండుగా ఉన్న సరుకంతా.. దాదాపు 40 లక్షల రూపాయల విలువైన మద్యం అంతా మంటల్లో కాలి బూడిదైంది.

## అర్హత లేని కులాలను ఓబీసీ జాబితాలో చేర్చొద్దు

**బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం**

**హైదరాబాద్:**

దేశ వ్యాప్తంగా 80 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలన్న నిర్ణయాన్ని జాతీయ కమిషన్ వెనక్కి తీసుకోవాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. దేశంలోని బీసీలకు జాతీయ బీసీ కమిషన్ తీరని అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర జాబితాలో ఉండి, కేంద్ర జాబితాలో లేని కులాలను కలిపితే ఎవరికీ, ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ అర్హత లేని కులాలను ఓబీసీ జాబితాలో కలపడం సమంజసం కాదని పేర్కొన్నారు. అదే జరిగితే బీసీల ఆగ్రహాన్ని బిజెపి ప్రభుత్వం త్వరలోనే చూస్తుందని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగా బీసీలకు ఎలాంటి పథకాలు అమలులో లేవన్నారు. 2023-24 కేంద్ర బడ్జెట్లో ఓబీసీలకు కేవలం రూ.2 వేల కోట్లు కేటాయించడం బీసీలపై కేంద్రానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనమని మండిపడ్డారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయడంతో పాటు వెంటనే కులగణన చేపట్టాలని గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## ప్రాణం తీసిన సెల్ఫీ సరదా

**హనుమకొండ**

హనుమకొండ జిల్లాలో ఓ యువకుడి సెల్ఫీ సరదా ప్రాణం తీసింది. నడికూడ మండలం కంఠాత్మకూర్ చెక్ డ్యామ్ లో పడి మహమ్మద్ ఇస్మాయిల్ అనే యువకుడు మృతి చెందాడు. చెక్ డ్యాం దగ్గర యువకుడు సెల్ఫి తీసుకుంటుండగా ప్రమాదం జరిగింది. ముగ్గురు స్నేహితులు కలిసి చెక్ డ్యాం దగ్గరికి ఫోటో షూట్ కి వెళ్ళినట్లు సమాచారం. మరో ఇద్దరు యువకులు క్షేమంగా బయటపడ్డారు. ముగ్గురు యువకులు హనుమకొండ జిల్లాకు చెందినవారు. ఎర్రగట్టుగుట్టలోని కిట్స్ కాలేజీలో బీటెక్ చదువుతున్నారు. మృతుడు ఇస్మాయిల్ స్వస్థలం హనుమకొండ జిల్లా సుబేదారి.

# త్యాగఫలం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం

**ప్రతి రంగంలో తెలంగాణ అద్భుత ప్రగతి సాధించింది**


**అమరుల కుటుంబాలకు అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా ఉంది**

**అమరుల త్యాగాలు శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతాయి**

**అమరుల ఆశయ సాధన దిశగా మనమంతా కృషి చేయాలి**

**శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు**

**పెద్దపల్లి**



అమరుల త్యాగఫలంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి. భాను ప్రసాద్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం పెద్దపల్లి నియోజక, జిల్లా కేంద్రంలోని ఎం.పి.డి.ఓ. కార్యాలయం వద్ద గల అమరుల స్థూపం వద్ద నిర్వహించిన అమరుల సంస్మరణ దినోత్సవంలో శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి. భాను ప్రసాద్ రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి లు పాల్గొని అమరవీరుల స్థూపంకు పూల మాలలు వేసి అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో అమరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ తొలి, మలి, తుదిదశ ఉద్యమాల్లో రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనేక మంది త్యాగధనులు ఉద్యమంలో పాల్గొన్నారని, వారి త్యాగాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని ఆయన అన్నారు. 1969 లో ఉవ్వెత్తున వచ్చిన ప్రజా ఉద్యమం తర్వాత తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆకాంక్ష ప్రజలలో ఉన్నప్పటికీ, దానికి ఒక వేదిక కల్పించి 2001 లో ఉద్యమాన్ని సీఎం కేసీఆర్ ప్రా రంభించారని, 14 ఏళ్లపాటు శాంతియుతంగా ఉద్యమ పందాతో ముందుకు తీసుకొని వెళ్లారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో దాదాపు 14 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం అయ్యారని, యువకులు, విద్యార్థులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఆత్మ బలిదానం చేసుకున్నారని , ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరవీరుల పాత్ర శాశ్వతంగా నిలిచిపోతుందని చీఫ్ విప్ పేర్కొన్నారు. అమరుల త్యాగంతో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి అన్ని రంగాలలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దామని, గత 20 రోజులుగా వివిధ శాఖల నుంచి అందుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను, వచ్చిన మార్పులను వివరిస్తూ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నా మని ఆయన తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో రాష్ట్ర సాధన కోసం 37 మంది ప్రాణాలకు సైతం లెక్కచేయ కుండా ఆత్మ బలిదానం చేసుకున్నారని, వీరి త్యాగాలను గుర్తిస్తూ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 10 లక్షలు ఆర్థిక సహాయం, అర్హులైన వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆ కుటుంబాలకు ఆసరాగా, అండగా సీఎం కేసీఆర్ నిలిచారని ఆయన తెలిపారు. అమరుల ఆశయాల సాధన దిశగా మనమంతా కృషి చేయాలని, వారి ఆశయాలను నిరంతరం గుర్తు చేసుకుంటూ ఆ దిశగా రాష్ట్ర ప్రయాణం జరగాలని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ ఆకాంక్ష లను, అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తూ అద్భుత పాలన సాగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని అమరవీరుల కుటుంబాల వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమరవీరుల కుటుంబాలతో కలిసి శాసనమండలి చీఫ్ విప్, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ అల్పాహారం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అమరవీరుల కుటుంబ సభ్యులు, అదనపు కలెక్టర్ వి. లక్ష్మీ నారాయణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, పెద్దపల్లి జెడ్పిటిసి బండారి రామ్మూర్తి, జూలపల్లి జడ్పిటిసి లక్ష్మణ్, శ్రీరామ్ పూర్ జడ్పిటిసి తిరుపతిరెడ్డి, సుల్తానాబాద్ ఎంపీపీ బాలాజీ రావు, మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ఒకటే-కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్**

కాంగ్రెస్కు బీఆర్ఎస్కు తేడా లేదని, రెండు ఒకటేనని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. గతంలో ప్రజలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపిస్తే.. 12 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారని, ఎమ్మెల్సీలు మొత్తం కట్టకట్టుకొని బీఆర్ఎస్లోకి పోయారని ఆయన గుర్తు చేశారు. బీఆర్ఎస్కు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీనే నిలబడుతుందని స్పష్టం చేశారు. మహాజన్ సంపర్క్ అభియాన్.. ఇంటింటికీ బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఆయన అంబర్పేట్ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నో త్యాగాలు, ఆత్మబలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణ.. ఈ రోజు ఓ కుటుంబం పాలైంది. ఆ కుటుంబం వేల కోట్ల ప్రజల డబ్బును దోచుకొని మళ్లీ ఏలాలనుకుంటున్నది.. భూములు, బిల్డింగ్లు కొనాలనుకుంటున్నరు. ఈ రోజు తెలంగాణ అవినీతిమయం అయింది. కల్వకుంట్ల కుటుంబంపాలైంది. మాటల గారడితో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నరు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రావాలంటే.. రాష్ట్రం కోసం అమరులైన 1200 వీరుల ఆకాంక్షలు నెరవేరాలంటే.. బీఆర్ఎస్ కుటుంబ పార్టీని ప్రజలు ఓడించాలి. అవినీతి, నియంతృత్వ, అక్రమాలు చేసే పార్టీని, అధికారం దుర్వినియోగం చేసే పార్టీని ఓడించాలి. కాంగ్రెస్కు ఓటేస్తమంటే.. కాంగ్రెస్కు, బీఆర్ఎస్కు తేడా లేదు. గతంలో మనం చూశాం.. ప్రజలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపిస్తే.. 12 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు.. ఎమ్మెల్సీలు మొత్తం కట్టకట్టుకొని బీఆర్ఎస్లోకి పోయారు. అందుకే బీఆర్ఎస్కు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీనే నిలబడుతుంది. బీఆర్ఎస్తో బీజేపీ ఇప్పటి వరకు పెట్టుకోలేదు.. భవిష్యత్లో పెట్టుకోదు. కానీ కాంగ్రెస్ పార్టీ అనేక ఎన్నికల్లో పొత్తు పెట్టుకున్నది.. ఢిల్లీలో టీఆర్ఎస్ వాళ్లకు మంత్రి పదవులు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. రాష్ట్ర అసెంబ్లీలో కూడా టీఆర్ఎస్ వాళ్లు కాంగ్రెస్ హయాంలో మంత్రులుగా చేశారు. రాష్ట్రంలో నిజమైన ప్రజాప్రభుత్వం రావాలంటే, నిజమైన బీఆర్ఎస్ వ్యతిరేక ప్రభుత్వం రావాలంటే.. అది బీజేపీతోనే సాధ్యం. వందల, వేల కోట్ల రూపాయాలు అక్రమంగా సంపాదించి.. ఆ డబ్బును ఓటర్లకు పంచి ఎన్నికల్లో గెలవాలనే దుర్మార్గపు ఆలోచనతో ఇక్కడి అధికార పార్టీ, కేసీఆర్ ఉన్నారు.

డబ్బులతో ప్రజలను ఎక్కువసార్లు మభ్యపెట్టలేరు. గతంలో జరిగిన హుజూరాబాద్, హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలు అందుకు సాక్ష్యం. భారత ప్రధాన మంత్రి మోడీ గారు ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 9 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించేందుకు, దేశవ్యాప్తంగా బీజేపీ బూత్ కమిటీలు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తున్నాయి. ఈరోజు గోల్నాక డివిజన్లో పర్యటించి కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్నా 5 కేజీల ఉచిత బియ్యం వస్తున్నాయా? లేదా? అందరికీ బ్యాంక్ అకౌంట్ ఉందా లేదా? ఆయుష్మాన్ భారత్ అమలవుతున్నదా? లేదా? తెలుసుకున్నాం. స్కూళ్లు, కమ్యూనిటీ హాళ్లు నా హయాంలో కట్టించినవే.. బస్తీలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు అంబర్పేట్ నియోజకవర్గంలో బీజేపీ ప్రభుత్వ హయాంలో జరిగాయి. నరేంద్ర మోడీ గారికి ప్రత్యామ్నాయం లేదు. చిన్న చిన్న పార్టీలు ప్రజల ధానాన్ని దోపిడీ చేసే అవినీతి, కుటుంబ పాలన పార్టీలు అన్ని ఏకమైతే దేశానికి ప్రమాదం.. ఈ విషయం ప్రజలకు తెలుసు. వాళ్లు ఏకమైతే దేశం కుక్కలు చింపిన విస్తరి అయితది. మోడీ నాయకత్వంలో దేశంలో సుస్థిరమైన, ప్రజలకు అభివృద్ధి చేసే, దేశ గౌరవం పెంచే ప్రభుత్వం ఉన్నదని అన్నారు.

# జగనన్న సురక్ష పక్కా ప్లాన్ చేయాలి

**విజయవాడ:**




ప్రజలకు మెరుగైన సర్వీస్ ఇవ్వాలి. త్వరితగతిన పని అయితే.. ఆ సాయాన్ని వారు ఎప్పటికీ మర్చిపోరు. సీఎం జగన్ నేతలకు, అధికారులకు ఎప్పుడూ చెప్పే మాట ఇదే. కుల, మత, పార్టీలకు వ్యతిరేకంగా అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందాలని ఆయన ఆశపడుతూ ఉంటారు. అందుకు భిన్నంగా జరిగితే.. ఎంత పెద్ద లీడర్లకైనా, టాప్ క్లాస్ అఫీషియల్స్‌కు ఐనా తలంటేస్తారు. తాజాగా జగన్ మరో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జగనన్న సురక్షలో భాగంలో.. జూలై ఫస్ట్ నుంచి విలేజ్, వార్డ్ సచివాలయాల వద్ద స్పెషల్ క్యాంప్స్ 4 వారాల పాటు కండెక్ట్ చేయనున్నారు. అక్కడ వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలతో పాటు 11 రకాల సర్వీసులు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా అందించనున్నారు. చాలా కాలంగా మొండికి పడిన పనులకు ఇక్కడ చెక్ పెట్టనున్నారు. ఏవైనా పర్సనల్ డాక్యూమెంట్స్‌కు సంబంధించి ఇబ్బందులు ఉన్నా.. సంక్షేమ పథకాల అందడంలో జాప్యం జరుగుతున్నా.. అలాంటి సమస్యలకు ఇక్కడ సొల్యూషన్ లభిస్తుంది. ఈ స్పెషల్ క్యాంపుల కోసం అధికారులు ఇప్పటికే కసరత్తు మొదలెట్టారు. ఓఖఆూ, తహసీల్దార్‌ల ఆధ్వర్యంలో 2 స్పెషల్ టీమ్స్.. ఈ క్యాంపుల నిర్వహణ బాధ్యతను చూసుకుంటాయి. అవసరం అనిపిస్తే 3వ టీమ్ కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. ఇక పనుల తీరును పర్యవేక్షించేందకు ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఒక ప్రత్యేక అధికారి అందుబాటులో ఉంటారు. సచివాలయం పరిధిలో ఏ రోజు క్యాంపు నిర్వహిస్తున్నారో ముందుగా అందరికీ తెలిసేలా ప్రచారం చేస్తున్నారు. ఈ క్యాంపుల్లో పాల్గొనే వాలంటీర్లకు, సిబ్బందికి ప్రజంట్ ట్రైనింగ్ ఇస్తున్నారు. మీ సమస్యలు చిట్టాని రెడీ చేసి.. జూన్ 1వ తేదిన సచివాలయాలకు వెళ్లేందుకు రెడీ అవ్వండి.

# మహావీరుడు' సెకండ్ సింగిల్ బంగారుపేటలోన విడుదల



హీరో శివకార్తికేయన్ ,"మండేలా" ఫేమ్ మడోన్ అశ్విన్ దర్శకత్వంలో చేస్తున్న ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మహావీరుడు'. శాంతి టాకీస్ పై అరుణ్ విశ్వ నిర్మిస్తున్నారు. స్టార్ డైరెక్టర్ శంకర్ కూతురు అదితి శంకర్ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. భరత్ శంకర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. మేకర్స్ రెండవ సింగిల్ 'బంగారు పేటలోన' విడుదల చేసారు. బంగారుపేటలోన పాట బ్యూటీఫుల్ కంపోజిషన్ తో ఇన్స్టెంట్ గా కనెక్ట్ అవుతుంది. భరత్ ఈ పాటకు హై బీట్ లను అందించి అదితి శంకర్ తో కలిసి ఎనర్జిటిక్ గా ఆలపించాడు. ఈ పాట వెంటనే ఉత్సాహాన్ని పెంచుతుంది. ప్రోగ్రామింగ్ చాలా బాగుంది. ఈ పాటలో శివకార్తికేయన్ ,అదితి బ్యూటిఫుల్ కెమిస్ట్రీని పంచుకున్నారు. రెహమాన్ రాసిన చక్కని సాహిత్యం మరో పెద్ద హైలైట్.ఈ చిత్రానికి ఫిలోమిన్ రాజ్ ఎడిటర్ గా, విధు అయ్యన్న కెమెరామెన్ గా పని చేస్తున్నారు. ఈ చిత్రంలో యోగి బాబు, సునీల్, మిస్కిన్, సరిత వంటి ప్రముఖ తారాగణం వుంది.ప్రముఖ నిర్మాణ, పంపిణీ సంస్థ ఏషియన్ సినిమాస్ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్ గా రిలీజ్ చేస్తుంది. జూలై 14న మహావీరుడు విడుదల కానుంది.

# జూన్ 24న 'భోళా శంకర్' టీజర్




మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్ ఫిల్మ్ మేకర్ మెహర్ రమేష్ కాంబినేషన్‌లో వస్తున్న మొదటి సినిమా 'భోళా శంకర్'. ఇటీవల భోళా మ్యూజిక్ మానియా మొదలైంది. సినిమాలో మొదటి పాట విడుదల చేయగా ఫెంటాస్టిక్ రెస్పాన్స్ అందుకుంది. చిరంజీవి లీక్ చేసిన సంగీత్ సాంగ్ విజువల్స్ ఆడియన్స్‌ను అట్రాక్ట్ చేశాయి. సినిమా నుంచి విడుదల చేసిన ప్రతి పోస్టర్ ఆడియన్స్, అభిమానుల్లో సినిమాపై హైప్ పెంచింది. ఇప్పుడు భోళా శంకర్ నుంచి మరో గిఫ్ట్ రెడీ అయ్యింది.

ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళా శంకర్' టీజర్ జూన్ 24న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా విడుదల చేసిన చిరంజీవి కొత్త స్టైల్ సూపర్ వుంది. బ్లాక్ జీన్స్, బ్లాక్ టీ షర్ట్ మీద చెక్ షర్ట్ వేసిన మెగాస్టార్ సీరియస్ వాకింగ్ స్టైల్, ఆ లుక్ లో ఇంటెన్సిటీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి.

ఆల్రెడీ రిలీజ్ చేసిన ఫస్ట్ సాంగ్ యూట్యూబ్, ఆడియో ప్లాట్‌ఫార్మ్‌లో ట్రెండ్ అవ్వడమే కాదు, సినిమాపై అంచనాలు పెంచాయి. మెగాస్టార్ డ్యాన్స్, గ్రేస్ కి తగ్గట్టు మహతి స్వర సాగర్ ఎనర్జిటిక్ డ్యాన్స్ ట్యూన్ అందించారు. లిరికల్ వీడియోలో కొన్ని స్టెప్స్ చూపించినా, అవి వైరల్ అయ్యాయి. టీజర్ రిలీజ్ కోసం మెగా ఫ్యాన్స్, ఆడియన్స్ వెయిట్ చేస్తున్నారు.

అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో తమన్నా కథానాయికగా నటిస్తుండగా, కీర్తి సురేష్ చిరంజీవి సిస్టర్ గా కనిపించనుంది. ట్యాలెంటెడ్ యాక్టర్ సుశాంత్ ఈ సినిమాలో లవర్ బాయ్ తరహా పాత్రలో కనిపించనున్నారు.

డడ్లీ డీవోపీగా పని చేస్తున్నారు. సత్యానంద్ కథ పర్యవేక్షణ చేయగా తిరుపతి మామిడాల డైలాగ్స్ అందిస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్ గా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు. కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాత.భోళా శంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# జూలై 7న 'రుద్రంగి' విడుదల



జగపతి బాబు, ఆశిష్ గాంధీ, మమతా మోహన్ దాస్, విమల రామన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'రుద్రంగి'. ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అజయ్ సామ్రాట్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను జూలై 7న విడుదల చేస్తున్నట్లు తాజాగా చిత్రబృందం ప్రకటించింది. ఇప్పటికే అన్ని పాత్రల ఫస్ట్ లుక్ పోస్టర్స్. పాటలు, టీజర్ తో ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచిందీ సినిమా. ఒకప్పటి తెలంగాణ సామాజిక పరిస్థితులను నేపథ్యంగా ఎంచుకుని పీరియాడిక్ మూవీగా 'రుద్రంగి' రూపొందింది. నాటి తెలంగాణాలో దొరల ఆగడాలు ఎలా ఉన్నాయి అనేది కళ్ళకు కట్టినట్టు చూపించబోతున్నారు. భారీ నిర్మాణ విలువలు, ఆసక్తికర కథా కథనాలతో సినిమా ఆకట్టుకోబోతోంది.

జగపతి బాబు, ఆశిష్ గాంధీ, గానవి లక్ష్మణ్, విమలా రామన్, మమతా మోహన్ దాస్, కాలకేయ ప్రభాకర్, ఆర్ఎస్ నంద తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ – సంతోష్ శనమోని,

# 'సుందరం మాస్టార్'.. ఫస్ట్‌లుక్




హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన తారాగణంగా ఆర్.టి.టీమ్ వర్క్స్, గోల్ డెన్ మీడియా బ్యానర్స్‌పై కళ్యాణ్ సంతోష్ దర్శకత్వంలో రవితేజ, సుధీర్ కుమార్ కుర్రు నిర్మాతలుగా రూపొందుతోన్న చిత్రం 'సుందరం మాస్టార్'. సుందరం అనే టీచర్ చుట్టూ నడిచే కథే ఇది. తను గవర్నమెంట్ టీజర్. సోషల్ స్టడీస్ బోధిస్తుంటాడు. అయితే మిర్యాల మెట్ట అనే మారుమూల పల్లెలో ఇంగ్లీష్ టీచర్‌గా వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. అందులో అన్నీ వయసులవారు ఇంగ్లీష్ నేర్చుకోవటానికి విద్యార్థులుగా వస్తారు. మరి సుందరం మాస్టార్ వారికెలా ఇంగ్లీష్‌ను బోధించారు అనే విషయం తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందేనంటున్నారు మేకర్స్.

సుధీర్ కుమార్ కుర్రుతో కలిసి మాస్ మహారాజా రవితేజ ఈ సినిమాను నిర్మిస్తుండటం విశేషం. గురువారం ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను రవితేజ విడుదల చేసి చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తోన్న ఈ మూవీకి దీపక్ ఎరెగడ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని చిత్ర నిర్మాతలు తెలిపారు.

నటీనటులు: హర్ష చెముడు, దివ్య శ్రీపాద తదితరులు

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950